## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 10 | volume: 1 , Issue: 10 | గురువారం 7 ఆగష్టు 2025 పేజీలు : 9 వెల : 3.00


## హిమాచల్ ప్రదేశ్‌లో మెరుపు వరదలు




**– రెస్క్యూటీమ్ డేరింగ్ ఆపరేషన్.. 400 మంది యాత్రికులు సురక్షితం...**

ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఈ వర్షాలకు హిల్ స్టేట్స్ అయిన హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఆకస్మిక వరదలు చుట్టుముడుతున్నాయి. నిన్న ఉత్తరకాశీ జిల్లాలో జలవిలయం బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా హిమాచల్ ప్రదేశ్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. హిమాచల్ రాష్ట్ర వ్యాప్తంగా గతకొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. టాంగ్లింగ్ ప్రాంతంలో కురిసిన

మిగితా 7లో...

## ఒక పార్టీని టార్గెట్ చేస్తారా...



– ఎంపీపై సుప్రీం అసహనం, రూ.10 లక్షల జరిమానా...

న్యూఢిల్లీ: ప్రభుత్వ పథకాలకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పేరు వాడుకోవడంపై మద్రాసు హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు బుధవారంనాడు తోసిపుచ్చింది. ప్రభుత్వ పథకాల్లో సీఎం ఫోటోలను ఉపయోగించే విధాన్ని దేశమంతా అనుసరిస్తోందని, పిటిషనర్‌కు నిజంగానే అంత ఆందోళన ఉంటే ఒక పార్టీనే ఉద్దేశించి కాకుండా అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నేతలతో ఉన్న పథకాలను ఎందుకు సవాలు చేయలేదని నిలదీసింది. 'మీ రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వేదికలు చేయవద్దు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిటిషన్ వేసిన అన్నాడీఎంకే ఎంపీ సీవీ షణ్ముగంకు రూ.10 లక్షల జరిమానా విధించింది. 'విత్ యు స్టాలిన్' పేరుతో నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాన్ని ఇటీవల మద్రాసు హైకోర్టులో షణ్ముగం సవాలు చేశారు. దీనిపై ప్రజా సంక్షేమ పథకాల్లో జీవించి ఉన్న నేతల పేర్లు వాడొద్దంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిని తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. దీనిపై సీజేఐ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. తమిళనాడు ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వకేట్ ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. రాజకీయ నేతల పేర్లతో ఉన్న పథకాలపై గతంలో ఇచ్చిన తీర్పుల్లో ఎలాంటి న్యాయపరమైన నిషేదాజ్ఞలు లేవన్నారు.

## చేనేతలకు

### కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్



అమరావతి: చేనేతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. ఇవాళ(శుక్రవారం ఆగస్టు1) నుంచే ఉచిత విద్యుత్ అమలుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు ప్రకటించారు. నేతన్నల ఉచిత విద్యుత్‌కు రూ.125 కోట్ల వ్యయాన్ని ఏపీ ప్రభుత్వం ఖర్చు చేయనుంది. అయితే, 50 వేల మగ్గాలు, 15 వేల మర మగ్గాలు కలిగిన కుటుంబాలకు ఉచిత విద్యుత్ ద్వారా లబ్ధి చేకూరనుంది. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు మంత్రి సవిత. జాతీయ చేనేత దినోత్సవానికి వారం ముందుగానే ఉచిత విద్యుత్ పథకం అమలుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చడంపై సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. కడప జిల్లాలోని జమ్మలమడుగులోఇవాళ(శుక్రవారం) సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా చేనేతల ఉచిత విద్యుత్ అమలుపై సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.

## రౌడీ షీటర్ హత్య కేసును 24 గంటల్లో చేధించిన పోలీసులు



జగద్గిరిగుట్ట : నగరంలోని కూకట్‌పల్లి ఎల్లమ్మబండలో రౌడీషీటర్ హత్య కేసును పోలీసులు 24 గంటల్లో చేధించారు. కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి వివరాలను వెల్లడించారు. కర్ణాటకనుంచి వచ్చి ముషీరాబాద్‌లో నివాసముంటున్న మహబూబ్ (40) స్క్రాప్ దుకాణం నిర్వహిస్తూ దొంగతనం, హత్య సహా 13 కేసుల్లో నిందితుడని తెలిపారు. అతడిపై రౌడీషీట్ కూడా కొనసాగుతోందని వివరించారు. ఐదేండ్ల క్రితం ఎల్లమ్మబండకు చెందిన స్క్రాప్ వ్యాపారి సయ్యద్ ఫాజిల్ (48) వద్ద రూ.11 లక్షలు అప్పు తీసుకున్నాడు. డబ్బులు తిరిగి ఇవ్వాలని పలుసార్లు అడగ్గా చంపుతానని బెదిరించాడు. ఈ నేపథ్యంలో అప్పు ఇచ్చిన ఫాజిల్, అతని మేనల్లుడు సయ్యద్ జహంగీర్(23) మహబూబ్‌ను చంపేందుకు పథకం వేశారు. ఎల్లమ్మబండకు చెందిన ఆటోడ్రైవర్లు షేక్ కరీం (23), షేక్‌అమీర్(23) సహకారం తీసుకుని ప్రణాళిక ప్రకారం మాట్లాడుకుందామని మహబూబ్‌ను మంగళవారం సాయంత్రం ఎల్లమ్మబండలోని గుడ్‌వీల్ హోటల్‌కు పిలిచారు. అందరూ కలిసి టీ తాగుతుండగానే ఒక్కసారి కత్తులతో దాడి చేసి హత్య చేసి పారిపోయారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు బుధవారం నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపామని, హత్యకు ఉపయోగించిన కత్తులు, ఆటో స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

## బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకపోతే

## మోదీని గద్దె దించైనా సాధిస్తాం



- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చలో దిల్లీ కార్యక్రమం...
- జంతర్‌మంతర్ వేదికగా కాంగ్రెస్ పోరుబాట...
- బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకపోతే మోదీని గద్దె దించి సాధిస్తాం...
- సీఎం రేవంత్‌రెడ్డి...

ప్రధానమంత్రి మోదీ, బీజేపీ నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పోరుబాట పేరుతో నిర్వహించిన బీసీ ధర్నాలో సీఎం మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లపై గల్లీలో ఉండలేక దిల్లీలోనే తేల్చుకుందామని చలో దిల్లీ కార్యక్రమం చేపట్టామన్న రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామని చెప్పారు. దిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ఇచ్చినట్లు తెలిపారు. 2018లో మాజీ సీఎం కేసీఆర్ రిజర్వేషన్లను 50 శాతం మించకుండా చట్టం చేశారని, కొత్త చట్టం చేయాలంటే గత చట్టం గుదిబండగా మారిందని రేవంత్ రెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కేబినెట్ ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు, విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రానికి పంపినట్లు ఆయన తెలిపారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తూ చేసిన గవర్నమెంట్ ఆర్డినెన్స్‌ను కేంద్రానికి పంపామని 4 నెలలైనా రాష్ట్రపతి ఆమోద ముద్ర పడలేదని సీఎం రేవంత్? పేర్కొన్నారు. మోదీ, బీజేపీ బిల్లులను అడ్డుకుని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారన్న ఆయన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను మోదీ మెడలు వంచి అయినా సాధిస్తామని చెప్పారు. తెలంగాణలో దీక్ష చేస్తే కేవలం రాష్ట్ర పార్టీల మద్దతు మాత్రమే ఉంటుందని ఆశించి దిల్లీలోకి వస్తే ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండి కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయని అన్నారు.

## చరిత్ర సృష్టించిన అమిత్ షా..



హోంమంత్రి అమిత్ షా కొత్త రికార్డు సృష్టించారు. కేంద్ర హోంమంత్రిగా అత్యధిక కాలం పనిచేసిన వ్యక్తిగా నిలిచారు. 2,258 రోజులు హోంమంత్రిగా పనిచేసిన అమిత్ షా, బీజేపీ సీనియర్ నాయకుడు లాల్ కృష్ణ అద్వానీ రికార్డును బద్దలు కొట్టారు. అత్యంత ఎక్కువ కాలం పనిచేసిన కేంద్ర హోంమంత్రిగా నిలిచారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో రెండవసారి ఆయన మే 30, 2019న పదవీ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం (ఆగస్టు 5) జరిగిన నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ పార్లమెంటరీ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర హోంమంత్రిని ప్రశంసించారు. 2019లో జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక హోదాపై పార్లమెంటులో ఆర్టికల్ 370ని రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించిన రోజు ఇది. దీంతో పాటు, అమిత్ షా తన పదవీకాలంలో అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఆయన చేసిన ప్రకటనలు, ప్రతిపక్షాలకు తగిన సమాధానాలు కూడా ఆయన సాధించిన విజయాలలో ఉన్నాయి. ఇప్పటి వరకు హోంమంత్రిగా అత్యధిక కాలం పనిచేసిన రికార్డు భారతీయ జనతా పార్టీ నాయకుడు లాల్ కృష్ణ అద్వానీ పేరిట ఉంది. కాంగ్రెస్ నాయకుడు గోవింద్ బల్లభ్ పంత్ మూడవ స్థానంలో ఉన్నారు. అద్వానీ మార్చి 19, 1998 నుండి మే 22, 2004 వరకు ఈ పదవిలో 2,256 రోజుల పాటు కొనసాగారు. కాంగ్రెస్ నేత గోవింద్ బల్లభ్ పంత్ జనవరి 10, 1955 నుండి మార్చి 7, 1961 వరకు మొత్తం 6 సంవత్సరాల 56 రోజులు హోంమంత్రిగా కొనసాగారు. అదే సమయంలో వారిద్దరినీ కాదని, మే 30, 2019 నుండి ఆ పదవిలో ఉన్న అమిత్ షా ఆగస్టు 4, 2025న తన 2,258 రోజులను పూర్తి చేసుకున్నారు.

## తండ్రీ, కొడుకుల మధ్య గొడవ...



**– జోక్యం చేసుకున్న పోలీస్ అధికారిని నరికి చంపారు...**

చెన్నై: తండ్రీ, ఇద్దరు కొడుకుల మధ్య గొడవ జరిగింది. వారు కొట్టుకుంటున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఒక పోలీస్ అధికారి అక్కడకు చేరుకున్నారు. తండ్రీ, కొడుకుల గొడవలో జోక్యం చేసుకున్నారు. అయితే ఆ ముగ్గురు కలిసి కొడవలితో ఆయనపై దాడి చేసి నరికి చంపారు. తమిళనాడులోని తిరుప్పూర్ జిల్లాలో ఈ షాకింగ్ సంఘటన జరిగింది.

మిగితా 7లో...

## సుజాతనగర మండలంలో భారీ గేట్ల వల్ల వాహనదారులకు ఇబ్బందులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 6 (మనవార్త ప్రతినిధి)** సుజాతనగరం, ఆగస్టు 6:సుజాతనగర మండలంలో ఇటీవల ఏర్పాటు చేసిన భారీ గేట్ల వల్ల ప్రజలు, ముఖ్యంగా వాహనదారులు తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారు. రహదారులపై అనూహ్యంగా ఏర్పాటు చేసిన ఈ గేట్లు, ట్రాఫిక్‌కు అడ్డంకిగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ గేట్లు రహదారి మధ్యలో ఏర్పాటు చేయడం వల్ల పెద్ద వాహనాలు, యంత్రాలు, ఇసుక లారీలు, అత్యవసర సేవల వాహనాలు వెళ్లేందుకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ప్రజలు చెబుతున్నారు. పైగా రాత్రి సమయంలో ఈ గేట్లకు సరైన వెలుతురు లేకపోవడం వల్ల ప్రమాదాలు కూడా సంభవించే అవకాశం ఉందనిప్రజల ఆవేదన గతంలో బస్సు యాక్సిడెంట్ ఒక వ్యక్తి మరణించడం కూడా జరిగింది ఇక్కడున్న చిరు వ్యాపారస్తులు వారు రోడ్డు మీద వ్యాపారం చేయటంవల్ల అనేక యాక్సిడెంట్ జరిగాయి అయినా కార్పొరేషన్ పోలీస్ ఎమ్మార్వో ఆర్ఎంబివారు ఎవరు పట్టించుకోవటం లేదని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికే రహదారులు చిన్నగా ఉన్నాయి. ఇప్పుడు ఈ గేట్లు పెట్టడంతో ఎక్కడికైనా వెళ్లాలంటే చాల సమయం పడుతుంది. ఆంబులెన్స్ కూడా ఇబ్బంది పడుతోంది," అని స్థానిక వ్యక్తి శ్రీనివాస్ అన్నారు.అధికారుల స్పందన లేదు: ప్రజలు పలు మార్లు సంబంధిత అధికారులను కోరినప్పటికీ ఇంకా స్పందనలేదని తెలిపారు. గేట్లు ఎక్కడ స్థిరంగా ఉండాలో, ఎక్కడ తీయాలో స్పష్టమైన ప్రణాళిక లేకుండా ఇలానే గేట్లు పెట్టడం వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయి.ప్రజల డిమాండ్: స్థానికులు గేట్లను తాత్కాలికంగా తొలగించి, రహదారుల వాడకాన్ని సజావుగా చేయాలని, లేదా మరింత సమర్థవంతమైన ట్రాఫిక్ నియంత్రణ విధానాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

## సుజాతనగర్‌లో మరుగుదొడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు




**– ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 6 (మన వార్తా ప్రతినిధి )** సుజాతనగర్ మండలంలోని మెయిన్ రోడ్ పరిధిలో మరుగుదొడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో దైనందిన అవసరాల కోసం మరుగుదొడ్లు లేకపోవడం వల్ల మహిళలు, వృద్ధులు, ప్రయాణికులు తీవ్రమైన అసౌకర్యానికి లోనవుతున్నారు.ప్రజలు చెబుతున్నట్లుగా, ఇది కేవలం ఆరోగ్య సమస్య కాదు, మానవ హక్కుల సమస్యగా కూడా మారుతోంది. "ప్రతిరోజూ పనులకు వెళ్లేటప్పుడు తాగు నీటిని కూడా పరిమితం చేయాల్సిన పరిస్థితి వస్తోంది," అని ఓ మహిళ విలాపించారు.ప్రాంత ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారులను అడిగినా స్పందన లేకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే చర్యలు తీసుకోకపోతే, వారు నిరసనల బాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు.సమస్యను పరిష్కరించేందుకు స్థానిక పంచాయితీ, మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## గొల్లగూడెం గ్రామంలో పారిశుద్ధ్యం పరిస్థితి దారుణం



**–అధికారుల ప్రవర్తనపై గ్రామస్తుల ఆగ్రహం..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 6 (మనవార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం,తేదీ: 06-08-2025సుజాతనగర్ మండలంలోని గొల్లగూడెం గ్రామంలో గత కొన్ని వారాలుగా పారిశుద్ధ్య పనులు నిలిచిపోయిన నేపథ్యంలో గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కూలీలు గ్రామంలో మురుగు నీరు నిలిచిపోయి, చెత్త పేరుకుపోవడంతో దోమలు, రోగాల బెడద పెరిగిపోయింది.ప్రజల చెబుతోంటే, స్థానిక కార్పొరేట్ వారు లేదా సంబంధిత అధికారులు గ్రామంలో సరైన పర్యవేక్షణ చేయకపోవడంతో రోజురోజుకూ సమస్యలు ఎక్కువవుతున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో డ్రైనేజీ వ్యవస్థ కుంటుపడటంతో, మురుగు నీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు నడక కూడా కష్టంగా మారింది."చెత్త తీసే వారు రెండు వారాలుగా కనిపించలేదు. పిల్లలు బయట ఆడలేరు, పెద్దలు కూడా దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు," అని ఒక గ్రామస్తుడు ఆవేదన వ్యక్తం చేశాడు. మరోవైపు, గ్రామంలో వ్యాధులు వ్యాప్తి చెందే పరిస్థితి నెలకొన్నా, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తుల డిమాండ్: తక్షణమే పారిశుద్ధ్య పనులు పునరుద్ధరించి, గ్రామం మొత్తం శుభ్రపరచాలని, లేకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాల్సి వస్తుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు

## తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్

## జయంతి సందర్భంగా ఘన నివాళి



**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 6 మన వార్త ప్రతినిధి అంతోని** :తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు, ఆలోచనలు ఎప్పటికీ ఆదర్శప్రాయమైనవే.వారి కలల తెలంగాణను సమగ్ర అభివృద్ధితో తీర్చిదిద్దడమే మనందరి కర్తవ్యంగా భావించాలి అని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం ప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**–జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్...**

**వేములవాడ , ఆగస్టు 06 (మన వార్త ప్రతినిధి నందు రావు)** జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, స్వరాష్ట్ర ఏర్పాటుకు అంకితం చేసిన గొప్ప విద్యావేత్త ఆచార్య జయశంకర్ అని , వారి సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి పురస్కరించుకుని వారి చిత్ర పటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ నే తన ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనం గా నిలిచారన్నారు.ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికీ.. మన అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డి.పి.ఆర్.ఓ., వి.శ్రీధర్, జిల్లా యువజన స్పోర్ట్స్ అధికారి రాందాస్, ఎడి మైనింగ్ క్రాంతి కుమార్ కలెక్టరేట్ పర్యవేక్షకులు రాంచందర్, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్

## కొత్తపెల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బీసీ సాధికారిత సంఘం ఘన నివాళులు




**–పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా,..**

**వేములవాడ , ఆగస్టు 06 (మన వార్త ప్రతినిధి నందు రావు)** ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం పక్షాన వేములవాడ పట్టణంలోని బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి, పలువురు బీసీ ముఖ్యనేతలు ఘనంగా నివాళులు అర్పించారు.తెలంగాణ రాష్ట్ర సాధనకై నిరంతరం కృషి చేసిన మహనీయులు ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ అని,బీసీ రిజర్వేషన్ల సాధనకై వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, తెలంగాణ రాష్ట్రంకు నీళ్ళు,నిధులు, నియామకాల్లో,మౌలిక సదుపాయాల కల్పనలో, సంక్షేమ కార్యక్రమాల్లో,అభివృద్ధిలో తీవ్ర అన్యాయం జరుగుతుందని,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగితేనే,మన నీళ్ళు,నిధులు,నియామకాలు మనకు ధక్కుతాయన్న సంకల్పంతో, విద్యార్థి దశనుండి తెలంగాణ రాష్ట్ర సాధనకై కృషి చేసిన మహనీయుడు కొత్తపెల్లి జయశంకర్ అని నరేందర్ అన్నారు.జయంతి కార్యక్రమంలో పట్టణ బీసీ సాధికారిత సంఘం ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్,జిల్లా బీసీ నేతలు అంబాటీ సంతోష్,ఉయ్యాల భూమయ్య గౌడ్,మల్యాల దేవయ్య, సి హెచ్.రామస్వామి గౌడ్, ఎట్టెం సాయి కృష్ణ, కైరి పర్శారాములు,అన్నారు ఇస్తారీ,మ్యాణ రాజేష్,పిప్పరి శ్రీకాంత్,ఎలాగాంధుల రమేష్,దప్పుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్



**–జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..**

**భద్రాది కొత్తగూడెంజిల్లా ఆగస్టు 6 మన వార్తా ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి.వేణు గోపాల్ తో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆచార్య జయశంకర్ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం లిజిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు.ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని , ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు..ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, డి సి ఓ రుక్మిణి మరియు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ...



**దుబ్బాక ఆగష్టు 6 మనవార్త ప్రతినిధి భూషణ్ గౌడ్** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలో కలెక్టర్ హైమావతి ఆకస్మిక తనిఖీ చేపట్టారు తనిఖిలో భాగంగా స్థానిక సందర్శించారు అనంతరం ఎరువుల విక్రయ కేంద్రం సందర్శించారు.ఇట్టి కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాలయ్య మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ వ్యవసాయ అధికారి నరేష్ పాల్గొన్నారు.

## మైనర్ లు వాహనాలు నడప వద్దని హితబోధ



**జహీరాబాద్, ఆగష్టు 6 (మన వార్త)**: మైనర్ లు ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు నడప వద్దని బ్లూ కోల్ట్ పోలీసు సిబ్బంది విద్యార్థులకు సూచించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం స్రవంతి జూనియర్ కళాశాల కు బ్లూ కోల్ట్ సిబ్బంది వెళ్లి 21 సంవత్సరాలు నిండని మైనర్లు వాహనాలపై కళాశాలకు రావొద్దని హితవు పలికారు. వాహనాలపై రావడం పునరావృతం అయితే చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హెచ్చరించారు.

## ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా



**దుబ్బాక ,ఆగష్టు6 (మనవార్త ప్రతినిధి భూషణ్ గౌడ్ )**సీఎం రేవంత్ రెడ్డి బిడిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ఈరోజు ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు గారు మరియు మన ప్రియతమ నాయకులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సి. హెచ్. శ్రీనివాస్ రెడ్డి చిట్కాల మహిపాల్ రెడ్డి గార్లతో కలిసి మన సిద్ధిపేట్ జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పాల్గొనడం జరిగింది.సిందం శేషికాంత్ మాట్లాడుతూ మన తెలంగాణ లో మన రాహుల్ గాంధీ గారు ఇచ్చిన మాట బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అలాగే కాంగ్రెస్ పార్టీ మన బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు పార్లమెంట్ లో వాయిదా తీర్మానం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో జంతర్ మంతర్ వద్ద జరిగిన మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అని అన్నారు.

## బిసిల 42%రిజర్వేషన్ సాధనకై ఉద్యమ బాట



**-రిలే నిరాహార దీక్షలు ప్రారంభం..**

**కొడిమ్యాల :ఆగస్టు 6 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్** 42% రిజర్వేషన్ కల్పించాలని కొడిమ్యాల మండల గ్రామపంచాయతీ ముందు %దీజ% నాయకులు బింగి మనోజ్ కుమార్, బల్ల అంజయ్య,భోగ రాకేష్, సల్లవొద్దిన్,మచ్చ రాజ్ కుమార్ ఒక్క రోజు రిలే నిరాహార దీక్ష చేశారు వీరికి సంగిభావంగా కొడిమ్యాల మండలం లోని అన్ని రాజకీయ పార్టీలు కుల సంఘాలు వ్యాపార సంఘాలు సంగిభావం ప్రకటించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ మెడికల్ యూనియన్ అధ్యక్షులు మొగిలిపాలెం శ్రీనివాస్ కొండూరు ప్రవీణ్ కొత్తూరి స్వామి, సురుగు శ్రీనివాస్ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్ తేది 8 వరకు పొడిగింపు




**(మన వార్త):** పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్ తేది ఆగష్టు 8 వరకు పొడిగించినట్లు శ్రీ సంగమేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రంజోల్ ప్రిన్సిపాల్ కె సువర్ణలత పత్రికా ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిది రంజోల్ లో గల పాలిటెక్నిక్ కళాశాలలో 2025-26 విధ్యా సవత్సరానికి మిగిలిన డిప్లమా ఇంజనీరింగ్ కోర్సులకు అర్హత కలిగిన పదవ తరగతి ఉ త్తీర్ణులై, పాలిసెట్ 2025 లో అర్హత సాధించని అభ్యర్థులు ఈ నెల 5, 6, 7 వ తేదీలలో దరఖాస్తు చేసుకోవచ్చని గతంలో సూచించారు. అయితే సాంకేతిక విద్యా శాఖ ఉన్నత అధికారుల సూచన మేరకు ఆగష్టు 8 వ తేది వరకు స్పాట్ అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని తాజాగా సూచించారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ఆగష్టు 8 న నిర్వహించబడునని వివరించారు. అన్ని ఒరిజినల్ ధ్రువ పత్రాల తో, జిరాల్స్ కాపీల తో, తెలంగాణ సాంకేతిక విద్యాశాఖ సూచించిన ఫీజును తక్షణమే చెల్లించేలా సిద్ధంగా ఉండాలన్నారు. పూర్తి వివరాలకు యం నాగరాజు 97046 71915, ఎస్ ప్రవీణ్ కుమార్ 94408 82884 లను సంప్రదించాలని ప్రిన్సిపల్ సూచించారు.

## పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా



**కొడిమ్యాల:ఆగస్ట్ 6 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్** కొడిమ్యాల మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండ, నమిలికొండ, తుర్కాశినగర్ గ్రామాలలో పల్లె పల్లె కు కాంగ్రెస్ జెండా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్బంగా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురావేశారు స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని గత 16 నెలలలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులన, సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువెరీ నారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి ప్యాక్స్ చైర్మన్ బండ రవీందర్ రెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు నర్సయ్య, రాజేందర్,సయ్యద్ అబ్దుల్లా, నాయకులు మ్యాకల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## తమ్ముడు తప్పి పోయాడని అన్న పిర్యాదు



**జహీరాబాద్, ఆగష్టు 6 (మన వార్త):** తన తమ్ముడు గోవింద్ పూర్ కృష్ణ (45) తండ్రి అడివప్ప, ముదిరాజ్ సామాజిక కులం తప్పి పోయాడని అన్న గోవింద్ పూర్ వెంకట్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం జహీరాబాద్ పట్టణం మాణిక్ ప్రభు మహల్లా లో నివాసం ఉండే కృష్ణ కు మూడు సంవత్సరాల క్రితం తన భార్యతో మనస్పర్థాలు రావడంతో, భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుండి కృష్ణ తన అన్న వెంకట్ తో ఉంటున్నాడు. కృష్ణ 14 జులై 2025 ఉదయం పనికి వెళుతున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్ళాడు. ఇంత వరకు ఇంటికి రాక పోవడం తో వెంకట్ పోలీసులకు పిర్యాదుహొచేశాడు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**-లైబ్రరీని సైన్స్ ల్యాబ్ పరిశీలన.. ప్రాక్టీస్ పై ఆరా...**
**-తరగతి విద్యార్థులతో కలిసి బయాలజీ క్లాస్ విన్న కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. స్కూల్ లో లైబ్రరీని , సైన్స్ ల్యాబ్ పరిశీలించారు. విద్యార్థులు రెగ్యులర్ ప్రాక్టికల్ చేస్తుంటారా.. అని అడిగారు. మొత్తం స్కూల్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు. అందులో 10వ తరగతి విద్యార్థుల సంఖ్య ఎంత అని అడిగారు. 10 వ తరగతి విద్యార్థులతో కలిసి బయాలజీ క్లాస్ విన్నారు.విద్యార్థులు అందరికీ క్లాస్ బాగా అర్థమవుతున్నాయి అని అడిగారు. ఇప్పటి నుండే విద్యార్థులకు వేదిక పరీక్షలకి ప్రిపేర్ అయేలా బోధన చేయాలి అన్నారు. ఈ సంవత్సరం కూడా 100 శాతం ఉత్తీర్ణత వచ్చిన విద్యార్థులకు సైకిల్ బహుమతి గా ఇస్తామనిహొచెప్పారు.

## మచ్చబొల్లారం లో ఘనంగా జరుపుకున్న తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 6 మనవార్త ప్రతినిధి అంతోని** : తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ కోదపల్లి జయశంకర్ జయంతిని మచ్చ బొల్లారం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి,తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన నిరంతర పోరాటం మరియు అమూల్యమైన సేవలను స్మరించారు.ఈ సందర్భంగా మచ్చ బొల్లారం డివిజన్ 133 కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ.ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం తెలంగాణ గుర్తింపు, సామాజిక న్యాయం, విద్యా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారు. ఆయన కలల తెలంగాణను గౌరవప్రదంగా, అభివృద్ధి దిశగా తీర్చిదిద్దుకోవడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువత, సంఘ ప్రతినిధులు పాల్గొని, తెలంగాణను ఆయన కలల ప్రకారం తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని సంకల్పబద్ధత వ్యక్తంహొచేశారు.

## భర్త కనిపించడం లేదని భార్య పిర్యాదు



**జహీరాబాద్, ఆగష్టు 6 (మన వార్త):** తన భర్త షేఖ్ మోయిాజ్ (33) కనిపించడం లేదని భార్య యాస్మీన్ బేగం (29) పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. యాస్మీన్ బేగంకు షేఖ్ మోయిాజ్ 10 సంవత్సరాలక్రితం వివాహం అయ్యిందని, వారికి ఇద్దరు కుమారులు ఉన్నారని, భర్త మేస్త్రి పని చేస్తాడని ప్రకటనలో పేర్కొన్నారు. 5 ఆగష్టు 2025 మధ్యాహ్నం 12 గంటలకు షేఖ్ మోయిాజ్ బయటకు వెళ్లి వస్తానని చెప్పి ఇంతవరకు ఇంటికి రాలేదన్నారు. చుట్టూ పక్కల, బంధువుల వద్ద వెతికినా ఎలాంటి ఆచూకీ దొరక లేదని, ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని పేర్కొన్నారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుహొఎస్ఐహొతెలిపారు.

## మొక్కజొన్న పంట పరిశీలించిన



**-వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి...**

**నిజాంపేట ఆగష్టు 6 (మన వార్త ప్రతినిధి నరేందర్)** నిజాంపేట మండలంలోని రజాక్ పల్లి, తిప్పనగుల్ల,కాసింపూర్ తాండ, గ్రామాలలోని మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయ పరిశ్రమ లింగారెడ్డి పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వర్షాదారిత మొక్కజొన్న పంట నీటి ఎద్దడిని ఎదుర్కొంటుందనీ. ప్రస్తుతం పంటపూత మరియు కంకి దశలో మొక్కజొన్న పంటలు ఉన్నాయి. కావున ఈ దశలో పంట నీటి ఎద్దడికి గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. నీటి ఎద్దడి పంట దిగుబడులపై గననీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది గనుక సహచర నీటి లభ్యత గల రైతుల సహకారం తీసుకొని పంటకు నీటి సరఫరా ప్రణాళికలను చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో రైతులు జీడి నారా గౌడ్,దుర్గాప్రసాద్హొఉన్నారు.

## బిజెపి మెడలే వంచి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ సాధిస్తాం




**-ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న బీసీ రిజర్వేషన్ సాధన కోసం భారీ ధర్నాలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య బుధ వారం రోజు పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గం తరపున ఢిల్లీలో ధర్నా కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. 5 , 6 , 7 తేదీలలో ఢిల్లీలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పర్యటించి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు పలు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.బుధవారం రోజు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న బీసీ రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ పోరుబాట ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మతోన్మాద పార్టీ బీజేపీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్ సాధిస్తామన్నారు. కులగణన , జనగణన చేసి భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా తీర్చిదిద్ది..మేము ఎంతో మాకాంత అనే నినాదంతో బావి ప్రధాని రాహుల్ గాంధీ ఆలోచనను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇంప్లిమెంట్ చేశారన్నారు. భారత ప్రధాని రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు మండుటెండల్లో మంచి కొండల్లో భారత దేశ ప్రజల స్థితిగతులను తెలుసుకోవడం కోసం పాదయాత్ర చేశారన్నారు. 1990 తర్వాత భారతదేశంలో కులగణన చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. బీసీలకు విద్య , ఉద్యోగం , రాజకీయ , స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ లో పెద్ద ఎత్తున్న ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. మోడీ బీసీ అని చెప్పుకుంటారు..కానీ బీసీల పై ఎలాంటి చిత్తశుద్ధిలేదన్నారు. బీసీలకు 42% శాతం రిజర్వేషన్ సాధించేవరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు , ఎంపీలు , ఎమ్మెల్యే ఊరుకునే ప్రసక్తే లేదని ఈ జంతర్ మంతర్ వద్ద బిజెపి పార్టీ మెడల్వంచి 42 శాతం రిజర్వేషన్ సాధిస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్యహొతెలిపారు.

## తన జీవితాన్ని తెలంగాణకు అంకితమిచ్చిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్



**-జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ 91 వ జయంతి పురస్కరించుకుని వారి చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి , స్వరాష్ట్ర ఏర్పాటుకు అంకితం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ అని , వారి సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ అన్నారు. తెలంగాణ ఆశ , శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనంగా నిలిచారన్నారు. ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికీ..అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , ఏవోజగన్మోహన్ ప్రసాద్ , బీసీ సంక్షేమ అధికారి సాహితి , యస్. సి కార్పొరేషన్ , ఈ డి శ్యామ్ సుందర్ , బీసీ సంఘం నాయకులు , కలెక్టరేట్ పర్యవేక్షకులు , సిబ్బంది తదితరులుహొపాల్గొన్నారు.

## ఆదర్శ లో షీటీమ్ అవగాహన సదస్సు



**జహీరాబాద్, ఆగష్టు 6 (మన వార్త):** జహీరాబాద్ పట్టణం ఆదర్శ విద్యాలయ లో షీటీమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ క్రైమ్, ఆడ పిల్లల పై వేధింపులు, ఈవ్ టీజింగ్, ఆడ పిల్లల పై జరుగుతున్న అగాయిత్యాల పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను షీటీమ్ హెడ్ కానిస్టేబుల్ నజీరుద్దిన్, కృష్ణ గౌడ్, కానిస్టేబుల్ గౌతమి లు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు శంకర్ పటేల్, ప్రిన్సిపాల్ పద్మావతి రావ్, ఉపాధ్యాయులు, విద్యార్థులుహొపాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి



**–అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. బుధవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో అన్ని శాఖల అధికారులతో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్ల పైవివిధ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక , విఐపిలు , అధికారులకు , ఇతరులకు అనుకూలంగా సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి , హ్యాండ్లూమ్ , మత్స్యశాఖ , హార్టికల్చర్ , మెప్మా , వైద్య , శిశు సంక్షేమ , సంక్షేమ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని , జిల్లా గ్రామీణాభివృద్ధి , హార్టికల్చర్ అగ్రికల్చర్ , అటవీ , విద్య , ఆర్టీసీ సివిల్ సప్లై ఎలక్ట్రిసిటీ హౌసింగ్ శాఖలు శకటాల ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ , అభివృద్ధి పథకాలు ప్రతిబింబించేలా స్టాల్స్ , శకటాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ , వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , భువనగిరి ఆర్డిఓ కృష్ణా రెడ్డి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , మున్సిపల్ కమిషనర్ రామలింగం , వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురికి గాయాలు

**జహీరాబాద్, ఆగష్టు 6 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గం ఝరా సంఘం మండలం ఏడాకులపల్లి గ్రామంలో ప్రమాద వశాత్తు వంట గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గొర్రె కంటి శంకరమ్మ అనే మహిళ బుధవారం ఉదయం ఇంట్లో వంట చేస్తుండగా, ప్రమాద వశాత్తు గ్యాస్ సిలిండర్ పేలింది. ప్రమాదంలో శంకరమ్మ తో పాటు ఆమె కుమారులు ప్రభు, విట్టల్ లకు తీవ్రంగా కాలిన గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో క్షత గాత్రులను జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కె మాణిక్ రావు నాయకులతో కలిసి ఆసుపత్రి కి చేరుకుని, ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్సల కొరకు జిల్లా ఆసుపత్రి కి తరలించారు. అధైర్య పడవద్దని బాధితులకు, కుటుంభ సభ్యులకు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే తో పాటు ఝరా సంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభు పటేల్, నరేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## తూప్రాన్ మున్సిపాలిటీలో మొక్కల పంపిణీ




**–ప్రజల భాగస్వామ్యంతో టార్గెట్ చేదిస్తాం –మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి..**

**తూప్రాన్ ఆగస్టు 6 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమాన్ని తూప్రాన్ మున్సిపాలిటీలో ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేస్తామని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగానే బుధవారం మున్సిపాలిటీలోని 10, 11వ వార్డులలో కమిషనర్ పర్యటించి ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేశారు. మున్సిపాలిటీకి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ 50 వేల మొక్కలు నాటాలని టార్గెట్ ఇచ్చినట్లు కమిషనర్ తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో కలెక్టర్ ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేస్తామని గణేష్ రెడ్డి పేర్కొన్నారు. మొక్కలు నాటడం తో పాటు వాటిని సంరక్షించే బాధ్యత పై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీఎం వాణిశ్రీ కి ఘన సన్మానం



**ఇల్లంతకుంట,ఆగస్టు 06 (మన వార్త ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అభివృద్ధికి అనుక్షణం కృషి చేసిన ఏ.పీ.యం వాణిశ్రీ ఉద్యోగ రీత్యా తిమ్మాపూర్ మండలానికి బదిలీపై వెళ్లుతున్న సందర్భంగా బుధవారం ఎంపీడీవో,మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు కలిసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శశికళ మాట్లాడుతూ మండలాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లిన ఏ.పీ.యం వాణిశ్రీ,మోడల్ సీఏఎల్ఎఫ్,మార్కెటింగ్,రుణాల చెల్లింపులు,ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని కార్యక్రమాలలోను,సామాజిక కార్యక్రమాలలోను రాజీపడకుండా సమన్వయం చేశారు అని పేర్కొన్నారు. వీ.ఓ.ఏ ల నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు,స్వశక్తి సంఘాల నుండి మండల సమాఖ్య వరకు,ప్రజాప్రతినిధులు మరియు పాత్రికేయులతో సమన్వయం సాధించి మండలానికి జాతీయస్థాయి అవార్డు అందించడంలో ముఖ్య పాత్ర వహించారు. ఈ సందర్భంగా మండలానికి నూతన ఏపీఎం గా బాధ్యతలు స్వీకరించిన లతా మంగేశ్వరి కి హర్షభరిత స్వాగతం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ,మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు,ఈసీ సభ్యులు,సీసీలు,మండల సమాఖ్య సిబ్బంది,వీఓఏలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**గంభీరావుపేట, ఆగస్ట్ 6 మన వార్త ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర సాధనకు అనునిత్యం పరితపించిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి వేడుకలు బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం ఎదుట జయశంకర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర సాధనకు చేసిన కృషిని కొనియాడారు. అదేవిధంగా రెవెన్యూ కార్యాలయం, మండల పరిషత్, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలతో పాటు పలు కార్యాలయాల లో జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. నిర్వహించిన ఆయా కార్యక్రమాల్లో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా తీగల పుష్పలత నియామకం



**ఇల్లంతకుంట, ఆగస్టు 06 (మన వార్త ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీలో కీలక నియామకం జరిగింది. జిల్లాలోని ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యురాలు తీగల పుష్పలతను జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా నియమిస్తూ పార్టీ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నియామక పత్రాన్ని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత బుధవారం పుష్పలత కు అందజేశారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితా రావు ఆదేశాలతో,మానకొండూర్ శాసన సభ్యులు, ఆరోగ్య ప్రధాత డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ సూచనల మేరకు,జిల్లా నాయకత్వంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా తీగల పుష్పలత మాట్లాడుతూ,తనను విశ్వసించి ఈ పదవికి ఎంపిక చేసిన పార్టీ పెద్దలకి,నాయకులకి,ప్రజా ప్రతినిధులకి,మాజీ ప్రజా ప్రతినిధులకి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యారెడ్డి,ముత్యం భాగ్యలక్ష్మీ,గడ్డమీదీ నాగలక్ష్మీ,అనంతారం గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్,వొల్లాల వెంకటేశం,బదుగు లింగం,చిట్టి రాంరెడ్డి,చొప్పరి అశోక్,ఆది మల్లయ్య,గడ్డమీది సాయి తిలక్,మండల మహిళా కమిటీ సభ్యులు,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



**–వెంకటాయపల్లి లో పర్యటించిన జడ్పీ సీఈఓ ఎల్లయ్య...**
**తూప్రాన్ ఆగస్టు 6 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జెడ్పి సీఈఓ ఎల్లయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం తూప్రాన్ మండలం వెంకటాయపల్లి గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనుల తీరును ఎంపీడీవో సతీష్ తో కలిసి పర్యవేక్షించారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆయన సూచించారు. వేడి పదార్థాలను తీసుకోవాలని అలాగే కాచి వడపోసిన నీటిని త్రాగాలని గ్రామస్తులకు ఎల్లయ్య సూచించారు. అనంతరం గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు.
కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా జయశంకర్ జయంతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 6 (మన వార్త ప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్ర భావజాలాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని తెలంగాణ జాగృతి జిల్లా ఇన్చార్జి వీరన్న అన్నారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ యాస, భాష, సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడడం కోసం జయశంకర్ విశేషంగా కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు లకావత్ సురేష్, ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుడు మాళోత్ రాజేందర్ నాయక్, హనుమంతు,పవన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయస్థానం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**–హాజరైన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి..వైద్య ఆరోగ్యశాఖ అధికారి..**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి**
జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు వారి సూచనల మేరకు సంస్థ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాయగిరిలోని సహృదయ వయోవృద్ధుల ఆశ్రమంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వయోవృద్ధులకు డాక్టర్లు వైద్య సేవలు , బీపీ , షుగర్ మరియు ఇతర అవసరమైన రక్త పరీక్షలు చేయడమే కాకుండా వారికి కావలసిన మందులను సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవిలత మాట్లాడుతూ వయోవృద్ధులు ఒంటరి వారు కారని రాజ్యాంగంలో వారికి ఉండే హక్కులను కాపాడటానికి ప్రతి పౌరుడు , సంఘ సేవ సంస్థలు కృషి చేయాలని తద్వార వారి సంక్షేమానికి , ఆరోగ్య భద్రతకు పాటుపడాల్సిన అవసరం ఉన్నదని తెలియజేశారు. జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ వయోవృద్ధులకు ఉచిత వైద్య సేవలు అందించడానికి తమ శాఖ ద్వారా ప్రతినెల వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వారికి కావలసిన మందులను అందజేస్తామని , వయోవృద్ధుల ఆశ్రమాలు నిర్వహిస్తున్నటువంటి వారు తగిన సమాచారాన్ని , వారి ఆరోగ్య స్థితిగతులను తమ శాఖకు తెలియజేసి వారి సంరక్షణకు , ఆరోగ్య భద్రతకు మరింత సేవలు అందించే విధంగా దోహదపడాలని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా మానసిక వైద్య అధికారి డాక్టర్ ప్రీతిస్వరూప్ , ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుమన్ కళ్యాణ్ , పి. హెచ్. సి బొల్లేపల్లి డాక్టర్లు యామిని , మురళి , వైద్య సిబ్బంది ఇస్తారి , విజయ , ఎల్లమ్మ , మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**–ఎస్సై యం కాశీనాథ్...**
**జహీరాబాద్, ఆగష్టు 6 (మన వార్త):** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని జహీరాబాద్ గ్రామీణ ఎస్సై యం కాశీనాథ్ యాదవ్ అన్నారు. బుధవారం జహీరాబాద్ మండల హోతి కే తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపల్ ఎ సురేఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈమెయిల్, వాట్సప్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్సు క్లిక్ చేస్తే, మీ మొబైల్లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని అన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసిక ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్ పై, చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్టులంటూ ఎవరైనా ఫోన్ ద్వారా బెదిరిస్తే ఎలాంటి ప్రలోభాలకు, భయాలకు గురికాకుండా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏటిపి జి రాజ్యలక్ష్మి, పాఠశాల కళాశాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరాటేలో గ్రాండ్ ఛాంపియన్ గా మొహమ్మద్ అప్సర్



**-మొహమ్మద్ అప్సర్ కు పలువురి అభినందన..**

**వేములవాడ, ఆగస్ట్ 06:(మన వార్త ప్రతినిధి )**

సిరిసిల్ల పట్టణంలోని ముస్లిం షాది ఖాన్ గార్డెన్స్ జరిగినతెలంగాణ రాష్ట్ర ఒపెన్ కరాటే, కుంగ్ ఫు చాంపియన్షిప్ 2025 పోటీలో వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీకి చెందినమొహమ్మద్ అప్సర్ సాధించారు.కుమ్మితే విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన వారితో అప్సర్ పోటీపడి గ్రాండ్ ఛాంపియన్షిప్ కప్ ను కైవసం చేసుకున్నారు. అనంతరం గ్రాండ్ మాస్టర్ అక్బర్ ఖాన్, సీనియర్ కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నన్, అన్వర్ ఖాన్, కుంగ్ ఫు గ్రాండ్ మాస్టర్ నేరెళ్ల శ్రీధర్ గౌడ్, ఆర్ విజయ్, రామకృష్ణ, కనకయ్య, బాలరాజు, కనకరాజు, జుబేర టోర్నమెంటనిర్వాహకురాలు సమీనా లు మహమ్మద్ అప్సర్ కు ఛాంపియన్షిప్కప్అందజేశారు. అప్సర్ ( బ్లాక్ బెల్ట్) గ్రాండ్ చాంపియన్షిప్ సాధించిన అప్సర్ ను వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అక్రమ్, మదీనా మజీద్ అధ్యక్షులు రజాక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్, అభినందించారు.

## మతవిద్వేషాలతో కేంద్రం రెచ్చిపోతుంది



**-ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ఐక్యం కావాలి...**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్...**

**దేవరకద్ర,ఆగస్టు06(మన వార్త ప్రతినిధి)**

కేంద్ర బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలతో రెచ్చిపోతుందని సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ అన్నారు.వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో బుధవారం నాడు మండల సిపిఎం శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తు కార్పొరేట్ సంస్థలకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కొమ్ము కాయడం సిగ్గుచేటన్నారు.అనేక రాష్ట్రాలలో ముస్లిం,క్రైస్తవులపై దాడులకి పాల్పడుతూ కేంద్రం సంబర పడుతుందన్నారు.కార్మికుల సంక్షేమాన్ని పక్కన పెడుతూ ప్రజాభివృద్ధిని భ్రష్టు పట్టిస్తుందని వెల్లడించారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ప్రజలకు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ప్రతి గ్రామాలలో సిపిఎం శాఖ సమావేశాలు ఏర్పాటు చేసుకుని బలోపేతం కావాలన్నారు.అంతకుముందు అమరులకు సంతాపం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మండ్ల రాజు,మండల కార్యదర్శి వెంకట్రాములు,అజ్జకోలు గ్రామ కార్యదర్శి మనివర్ధన్,నాయకులు బడికి విష్ణు ప్రసాద్,చిరంజీవి,చెన్నయ్య, వెంకటేష్,మొగిలి,అంజనేయులు, మాసన్న,వెంకటన్న,సుధాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పసుల వెంకన్న జన్మదిన వేడుకలు



**ఇల్లంతకుంట,ఆగస్టు 06 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో బుధవారం మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ నాయకులు,కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.పసుల వెంకన్నకు అందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన చిరకాలం ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్,ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ పుట్ట రవి,ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు లక్ష్మన్,మహిళ జిల్లా అధ్యక్షురాలు శోభరణి,మండల మైనార్టీ అధ్యక్షుడు జమాల్,అనంతగిరి పోచమ్మ దేవస్థానం చైర్మన్ అంతగిరి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రజనీకాంత్,మండల ఫిషరీస్ చైర్మన్ జెట్టి మల్లేశం,పట్టణ అధ్యక్షుడు మామిడి నరేష్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాసుపాక రమేష్,కాసుపాక సురేష్,ఆనంద్,అనిల్,ఆంజనేయులు,విలేకరులు సలీం, కృష్ణకాంత్,పైడి రాజు,వడ్డీక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోత నిరసిస్తూ రైతుల ధర్నా రాస్తారోకో




**గంభీరావుపేట, ఆగస్టు 6 మన వార్త ప్రతినిధి**

విద్యుత్ కోత నిరసిస్తూ గంభీరావుపేట మండలం రాజుపేట, కొత్తపల్లి గ్రామాలకు చెందిన రైతులు బుధవారము ధర్నా రాస్తారోకో నిర్వహించారు. దుబ్బాక- కామారెడ్డి ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఉదయం నాలుగు గంటలకు వచ్చిన కరెంటు కనీసము దినమున ఐదు గంటలు కూడా ఇవ్వడం లేదని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ కొద్ది గంటలు సరఫరా జరిగిన విద్యుత్ లో 10 గంటలు ట్రిప్ అవుతుందని, ట్రిప్పైన సమయం పూర్తి విద్యుత్ సరఫరా చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక విధానాలతో ఉన్న ప్రభుత్వం విద్యుత్ సమస్య పరిష్కరించని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రైతులు ఆరోపించారు. వారంలోపు సమస్య పరిష్కరిస్తామని ఏఈ హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి ఆందోళనను విరమించారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని రైతులు ఈ సందర్భంగా హెచ్చరించారు. విరమించడం జరిగింది. కార్యక్రమంలో కొత్తపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు భూపతి సురేందర్, రాజుపేట మాజీ సర్పంచ్ అల్లే సత్యం, కొత్తపల్లి మాజీ సర్పంచ్ నాగరాజుగౌడ్ లతోపాటు నాయకులు శ్రీధర్, మహేష్, గౌస్ ఉద్దీన్, అల్లే సత్యం, సుధాకర్ రావు, రమేష్ లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

### ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మండలి

## డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ జిల్లా ఆగస్టు 06(మనవార్త ప్రతినిధి):**తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ ఏకశిలా పార్కులోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ గా ఆయన చేసిన సేవలు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ తహశీల్దార్ రవీందర్ రెడ్డి,ప్రొఫెసర్ జయశంకర్ కుటుంబ సభ్యులు,వివిధ సంఘాల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో ఘనంగా కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



**-ఆయన సేవలను కొనియాడిన -తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి...**

**తూప్రాన్ ఆగస్టు 6 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)**

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి ఆర్డిఓ జయచంద్ర రెడ్డి పూలమాలలు సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా ఆర్డీవో కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్ని ప్రొఫెసర్ జయశంకర్ అంకితం చేశారన్నారు. 1952 ముల్కీ ఉద్యమంలో పాల్గొని ఎస్ఆర్సి కమిషన్ ముందు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వాదనను వినిపించారని అలాగే రాష్ట్ర ఆవశ్యకతపై పలు పుస్తకాలు జయశంకర్ రచించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆర్డీవో గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లు నాగరాజు, లక్ష్మణరావు, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి వేడుకలు



**గంభీరావుపేట. ఆగస్టు 6 మనవార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర సాధన సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకొని కళాశాలలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి వేడుకలను సోషల్ సైన్సెస్ విభాగము వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం. ప్రభాకర్ మాట్లాడుతూ, జయశంకర్ తెలంగాణ రాష్ట్రం వెనకబాడుతనాన్ని గుర్తించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం గా ఏర్పడినప్పుడే ఆంధ్ర పాలకుల నుండి విముక్తి పొంది అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతామని భావించి, తెలంగాణ రాష్ట్ర సాధన కు ఎన్నో ఉద్యమాలను నిర్వర్తించి, ప్రజలందరూ తెలంగాణ రాష్ట్ర సాధనలో మమేకమయ్యేటట్లుగా అహర్నిశలు కష్టపడి రాష్ట్ర సాధనకు రాచ బాటలు వేసిన మహోన్నత వ్యక్తి, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్. జయ శంకర్ సారు అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఐ కు ఏసి కోఆర్డినేటర్, డాక్టర్. వై. ఆంజనేయులు, ఎన్. ఎస్.ఎస్.పి ఓ పాక ధర్మపురి,డబ్ల్యూ సికోఆర్డినేటర్ వి. వాణి, డాక్టర్.కె.వి. బిక్షమయ్య, మనోహర్, సుచరన్, కృష్ణ ప్రసాద్, మహేష్,శైలజ, జగన్నాథం, దీపిక, భార్గవి, రవీందర్, రమ్య, అధ్యాపకులు అధ్యాపకేతర బృందం పాల్గొని, జయశంకర్ చిత్రపటానికి పూలమాలలుహొసమర్పించారు.

### ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలను అభివృద్ధి చేయాలంటూ కేంద్ర మంత్రికి

## వినతి పత్రం అందజేసిన ఎంపీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ



**-ప్రసాద్ పథకం కింద వరంగల్ ఆలయాల పునరుద్ధరణకు కేంద్ర మంత్రి హామీ..**

**వరంగల్ ఆగస్టు06(మనవార్త ప్రతినిధి):**ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలు,కాకతీయ వారసత్వ సంపదను పునరుద్ధరించాలంటూ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,గండ్ర సత్యనారాయణ,కె ఆర్ నాగరాజు,ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం కేంద్ర పర్యాట, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ని కలిసి వినతి పత్రం అందజేశారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ఆలయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఆలయాల పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి ఎంపీ వివరించారు. ఆలయ పునరుద్ధరణతో స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు.ప్రధాన ఆలయాలకు కేటాయించాల్సిన నిధుల వివరాలను కూడా కేంద్ర మంత్రికి అందజేశారు.అందులో భాగంగా వరంగల్ వేయి స్తంభాల ఆలయంలోని కల్యాణ మండపం మరమ్మతులు,విగ్రహ ప్రతిష్టాపన, పార్కింగ్ మరియు శౌచాలయాల కోసం 75 కోట్లు.భద్రకాళి ఆలయంలోని మహా మండపం పునర్నిర్మాణం,పర్యాటక సదుపాయాల కోసం 100 కోట్లు. చిల్పూర్ లోని శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయం తెలంగాణ తిరుపతి లోని భక్తుల వసతి గదులు, కొండపైకి రవాణా మార్గం కోసం 9.97 కోట్లు. భూపాలపల్లి జిల్లాలోని నపాక ఆలయం, కోటగుళ్లు,రెడ్డి గుడి ప్రత్యేక శిలలపై నిర్మితమైన ఆలయాల పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని కోరారు.అలాగే వరంగల్ కోటలో ఉన్న 14 ఆలయాలకు పునరుద్ధరణ పనులకు విధులు కేటాయించాలని ఎంపీ కేంద్రమంత్రి కోరారు.మొత్తం 185 కోట్లతో ఆలయాల పునరుద్ధరణ పనులు చేపడితే వరంగల్ నగరం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ద పడుతుందని తెలియజేశారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర పర్యాటక,సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వరంగల్ ప్రాచీన ఆలయాలను ప్రసాద్ పథకం లో చేర్చనున్నట్లు హామీ ఇచ్చారు.ఈ మేరకు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ఎమ్మెల్యేలు కేంద్రమంత్రకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వికలాంగుల ఆసరా పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయండి



**ఇల్లంతకుంట,ఆగస్టు 06 (మన వార్త ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వికలాంగులకు,వృద్ధులకు,ఒంటరి మహిళలకు చేయూతగా ఇచ్చే ఆసరా పెన్షన్లను పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తయినప్పటికీ,ఇంకా ఆ హామీ నెరవేర్చలేదని వికలాంగుల ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం రూ.2000 చొప్పున పెన్షన్ అందుతున్న వికలాంగులకు,వృద్ధులకు గత 18 నెలలుగా పెన్షన్ పెంపు అమలుకాకపోవడంతో ఇప్పటివరకు ఒక్కో వ్యక్తికి రూ.36,000,ఆగస్టు నెల కలుపుకుని మొత్తం రూ.42,000 బకాయి పెన్షన్ కింద చెల్లించాలన్న డిమాండ్ను వారు ఉంచుతున్నారు.అలాగే ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.ఈ నేపథ్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మరియు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు శ్రీ మందకృష్ణ మాదిగ వారి నేతృత్వంలో,వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ నెల ఆగస్టు 13,2025 (బుధవారం) రోజున హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో “వికలాంగుల చేయూత ఆసరా పెన్షన్ దారుల మహాగర్జన” నిర్వహించనున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ దివ్యాంగ జేఏసీ నాయకుడు మారవేణి చంద్రశేఖర్ యాదవ్ తెలిపారు.ఈ మహాగర్జన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి వికలాంగులు,వృద్ధులు,ఒంటరి మహిళలు,బీడీ కార్మికులు తదితర ఆసరా పెన్షన్ లబ్దిదారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొని,తమ హక్కుల కోసం గళమెత్తాలని ఆయన పిలుపునిచ్చారు.

## జిల్లా ఏరియా ఆసుపత్రిలో మొదటి క్యాన్సర్ కణతి తొలగింపు



**ములుగు ఆగస్టు 6 మనవార్త**

ములుగు జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇరువాలా ఆగాబాయ్ (58) భర్త స్వామి గ్రామం గౌస్పల్లి, ములుగు జిల్లా,గన్నేరు ప్రమీల (58) భర్త రమేష్ గ్రామం బండారుపల్లి ములుగు జిల్లా.ఈ ఇద్దరు పేషంట్స్ గత కొంతకాలంగా రొమ్ములో కణతులతో బాధపడుతూ ములుగు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కి రావడంతో జనరల్ సర్జరీ విభాగానికి చెందిన వైద్యులు పరీక్షలు చేసి ముక్క పరీక్ష (ఫైన్ నిడిల్ సైటలజీ) చేసి ప్రభుత్వ వైద్య కళాశాల పాథాలజీ విభాగాధిపతి డాక్టర్ గీతా పంపించారు.వారు రొమ్ము క్యాన్సర్ గా నిర్ధారణ జరపగా ఇతర పరీక్షల ద్వారా (సిటీ స్కాన్ అల్ట్రా సౌండ్ స్కాన్ , మరియు ఎక్స్ రే పరీక్షల) స్టేజ్ 2బి గా గుర్తించి క్యాన్సర్ కణతిని తొలగించాలని నిర్ణయించారు.జనరల్ సర్జరీ విభాగ అధిపతి డాక్టర్ వినయ్ బాబు బృందం, అనస్తీసియ విభాగ అదిపతి డాక్టర్ భారతి ఆధ్వర్యంలో హాస్పిటల్ వైద్య పర్యవేక్షకులు డాక్టర్ వలుపదాసు చంద్రశేఖర్ పర్యవేక్షణలో మొదటగా ఆగస్టు 2025 న గన్నేరు ప్రమీలకు,ఆగబాయ్ లకు 5 మంగళవారం ఆగస్టు 2025 రోజున విజయవంతంగా ఆపరేషన్ (రాడికల్ మాస్టెక్టమి) చేయటం జరిగింది.ప్రస్తుతము ఇద్దరు పేషంట్ల ఆరోగ్య పరిస్థితి కుదురుగా ఉంది,త్వరలోనే వారిని డిశ్చార్జ్ చేయటానికి ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ విధమైనటువంటి కీలకమైన ఆపరేషన్ ని ములుగు జిల్లా ప్రజలకి అందుబాటులోకి తీసుకువచ్చినందుకు జిల్లా మంత్రివర్యులు దనసరి సీతక్కకు,జిల్లా కలెక్టర్ దివాకర, టి, ఎస్ కు,వైద్య విద్యా సంచాలకులు సంబంధిత వైద్య బృందాలను జిల్లా ప్రజలు అభినందించారు.

## ఘనంగా తెలంగాణ జాతిపిత జయంతి



**-నివాళులు అర్పించిన బీసీ సమాజ్...**

**దేవరకద్ర,ఆగస్టు06(మన వార్త ప్రతినిధి)**

ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన సందర్భంగా పద్మావతి కాలనీ లోని గ్రీన్ బెల్ట్ దగ్గర బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ మరియు వివిధ కుల సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ సిద్ధాంతకర్త,స్వరాష్ట్ర సాధన కోసం జీవిత మొత్తం త్యాగం చేసిన త్యాగశీలన్నారు.తెలంగాణ తొలి దశ ఉద్యమానికి ఊపిరి పోసి మలిదశ ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచాడని,1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వ్యక్తి జయశంకర్ అని 1952 లో నాన్ ముల్కీ ఉద్యమంలో అలాగే సాంబార్ ఇడ్లీ గో బ్యాక్ ఉద్యమంలో పాల్గొని మరియు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాసి తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేసిన గొప్ప మహానుభావుడు జయశంకర్ అన్నారు.జయశంకర్ తన ఆస్తిని,జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేసిన గొప్ప త్యాగశీలన్నారు.విదేశాల్లో తెలంగాణ ఉద్యమాన్ని నడిపి తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా,ఢిల్లీ నుంచి అమెరికా దాకా వ్యాప్తిచేయడంలో ఆయన పాత్ర మరవలేనిదనీ, విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేసి,విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మొదటి ఎస్సార్సీ కమిషన్ ముందు హాజరై తెలంగాణ వాణిని బలంగా వినిపించిన మేధావి కొత్తపల్లి జయశంకర్ అని, అధ్యాపకునిగా పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి ఆచరించే మహనీయుడు అని శ్రీనివాస్ సాగర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్,ఎంబీసీ నాయకులు శేఖరా చారి,జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్,రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం,బీసీ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం,బీసీ సమాజ్ జడ్చర్ల నియోజకవర్గం కన్వీనర్ నాగోజి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా మినుముల పంపిణీ



**పెబ్బేరు ఆగస్టు06 (నిఘా న్యూస్)**

గుమ్మడం క్లస్టర్ రైతువేదికలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్లో భాగంగా 350మంది రైతులకు ఉచిత మినుముల(బ్లాక్ గ్రామ్) విత్తనాలను పంపిణీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 శాతంతో వీటిని ఉచితంగా అందజేశారు.భూసార పరీక్షలు చేయించిన అనంతరం పంటలు సాగుచేయాలని దీంతో సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి షేక్ మున్నా, ఏఈఓ ప్రశాంత్, హార్టీకల్చర్ అధికారి కృష్ణయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రశాంత్,ఆంజనేయులు,చక్రవర్తి మరియు రైతులు పాల్గొన్నారు.

## యుద్ధనౌక గద్దర్ వర్ధంతి వేడుకలు



**గంభీరావుపేట. ఆగస్టు 6 మన వార్త ప్రతినిధి**

మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్య వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ సంస్కృతిక సారధి ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి వేడుకలు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ తన పాటతో ప్రజల్ని మేలుకొలిపే తన ఆటతో ప్రజలను చైతన్యం వైపు నడిపించే తుది శ్వాస విడిచే వరకు పాటలు ఆటలు మరువలే తుపాకితో సాధించలేనిది ఓటు హక్కుతో సాధించవచ్చునని చెప్పిన గానం మూగబోయిన రోజుది తాను సజీవంగా లేనప్పటికీ తన పాటలు జీవం పోసుకొని ప్రజాక్షేత్రంలో చిరంజీవిలా ఉంటూనే ఉన్నాయని బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో త్యాగాలు చేసి తుది శ్వాస వరకు తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయ సాధనలో నడవాలని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ప్రేమ్ కుమార్ జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు మండల నాయకులు కడారి సందీప్ జేల్లా రాజనర్స్ తోడేటి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు పట్టివేత




**-సీజ్ చేసిన ఎస్ఐ యుగంధర్ రెడ్డి..**

**పెబ్బేరు.ఆగస్టు06(మన వార్త ప్రతినిధి)**

అక్రమంగా ఇసుక తరలిస్తున్న రాంపురం గ్రామానికి చెందిన మూడు ట్రాక్టలను పెబ్బేరు పోలీసులు మంగళవారం ఉదయం పట్టుకున్నారు.ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెట్రోలింగ్ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ మధు,కరుణాకర్ గౌడ్ మండలంలోని రంగాపురం బస్టాండ్ ప్రాంతంలో అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను ఆపి ఇసుకను తరలించడానికి అనుమతుల గురించి అడగగా వారు ఎలాంటి పర్మిషన్ కాగితాలు చూపించలేదు, పెబ్బేరు మండలం రాంపురం గ్రామానికి చెందిన షేక్ నబీషా, డ్రైవర్ చాకలి ఉదయ్,ఓనర్ గుజ్జుల విష్ణు,భూపాణి రాజేష్ లపై కేసు నమోదు చేసి మూడు ట్రాక్టర్లను సీజ్ చేశారు.ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపారు.

## వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు గుండ్లహారం తీసుకొని లోహపు పుస్తెలతాడు చేతిలోపెట్టి మోసం



**ఆగస్టు 6. మన వార్త ప్రతినిధి**

తలకొండపల్లి ఎస్సై ఎ.శ్రీకాంత్ వివరాల ప్రకారం వెల్జాల్ గ్రామానికి చెందిన రాచమల్ల మల్లమ్మ తేదీ 30-07-2025 నాడు మధ్యాహ్నం సాయిబాబా గుడి దగ్గర బెంజ్ పై కూర్చుని ఉండగా ఆమె దగ్గరికి ఇద్దరు (ఆడ,మగ ) వ్యక్తులు వచ్చి మాది ఆవంచ గ్రామం మీకు చుట్టాలము అవుతాము అని వృద్ధురాలికి మాయమాటలు చెప్పారు.ఆమె మెడలో ఉన్న తొమ్మిది గ్రాముల బంగారు గుడ్లహారం తీసుకొని పుస్తెలతాడు చేతిలో పెట్టి అక్కడ నుండి వెళ్ళిపోతారు.ఆమె మనవడికి చూపించగా అది నకిలీ అని తెలిసిపోతుంది.ఈ ఘటనతో వృద్ధురాలు కన్నీటి పర్వ తమయ్యింది. దాంతో స్థానిక పోలీస్?స్టేషన్?లో ఫిర్యాదు చేయగా ఎస్సై ఆదేశాల మేరకు క్రైమ్ కానిస్టేబుల్ బి. జాషువా సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ ఉన్న ప్రతి ఒక్క సీసీ కెమెరాలను పరిశీలించగా నిందితులు మిడ్జిల్ లో ఒక బంగారు షాపులో వాటిని అమ్మి డబ్బులు తీసుకొని వెళ్తారు.దాంతో బంగారు గుడ్లహారంని స్వాధీన పరుచుకుని నిందితుల గురించి వెతుకుతుండగా శంషాబాద్ సిసిఎస్ పోలీసుల సహాయంతో దొంగలను పట్టుకుంటారు.నిందితులని అదుపులోకి తీసుకొని విచారించగా ఇద్దరు భార్యాభర్తలు ఎరుకలి శ్రీను,ఎరుకలి అరుణ గా గుర్తించారు. వీరిద్దరిపై కూడా గతంలో దొంగతనం కేసులు ఉన్నాయి.ఈరోజు నిందితులను రిమాండ్‌కు తరలించారు. బంగారు గుడ్లహారంని త్వరగా రికవరీ చేసినందుకు క్రైమ్ కానిస్టేబుల్ జాషువాని ఎస్సై మరియు గ్రామస్తులు అభినందించారు.

## తల్లిపాల వారోత్సవాలు..



**గంభీరావుపేట: ఆగస్టు 6 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండలం సముద్రం లింగాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారము తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాలు పిల్లలకు ఎంతో ఆరోగ్యమని ప్రతి తల్లి బిడ్డకు ముర్రుపాలే పట్టాలని దాంతో పిల్లలు మంచి ఆరోగ్యవంతులుగా ఉంటారని వివరించారు. తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని బాలింతలకు గర్భిణీలకు పోషక ఆహారాన్ని అందించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మోతే కనకతార, త్రివేణి, ఆశా వర్కర్లు లావణ్య, స్వప్నలతో పాటు తల్లిదండ్రులు చిన్నారులు పాల్గొన్నారు.

## ఆర్బిట్ ఇ -టెక్నో పాఠశాలలో స్కూల్ పుపిల్ లీడర్ ఎన్నికల (మాక్ ఎలక్షన్స్)



**హసన్ పర్తి ఆగస్టు 06(మనవార్త ప్రతినిధి)**:హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం 65 వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామ శివారులోని ఆర్బిట్ ఇ- టెక్నో పాఠశాలలో భారతదేశం అనుసరిస్తున్న ఎన్నికల విధానం పై పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన తీసుకురావడం కోసం మంగళవారం మాక్ ఎలక్షన్స్ స్కూల్ పుపిల్ లీడర్ నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపల్ కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. భగవాన్ రెడ్డి మాట్లాడుతూ.ఈ ఎన్నికలలో పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులు పోటీ పడడం జరిగింది.ఇందులో విద్యార్థుల అభ్యర్థులు వీ.రాజు, ఆర్ శ్యామ్,బి.సాకేత్ నందన్,ఏ. తిరుపతి మరియు విద్యార్థిని అభ్యర్థులుగా ఎల్.శ్లోకన, జి వైష్ణవి నామినేషన్ వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ గా చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి , ప్రిసైడింగ్ అధికారులు అధ్యక్షులు గా చిట్టి రెడ్డి హారిక భగవాన్ రెడ్డి,వాసుదేవ రెడ్డి,ఎన్నికల కమిషనర్లు గా సారంగపాణి, మధుకర్ , ధ్రువీకరించే అధికారులుగా వెంకటేష్, ప్రశాంత్ ,శ్వేత, జావిద్ ఖాన్, పోలిలింగ్ అధికారులు గా రాజేష్, పోలింగ్ ఆర్గనైజింగ్ అధికారులుగాఎన్నికల బృందం అధికారులుగా చంద్రమోహన్, రమేష్, మహేష్,రాహుల్ రాజ్, మురళీకృష్ణ ,రజిత,రాధిక, మీడియా అధికారులుగా నిరంజన్,అబ్దుల్ ఖాన్ లు నిర్వహించారు.ఈ ఎన్నికలలో 800 మంది విద్యార్థినీ, విద్యార్థులు మరియు బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొని,ఉత్సాహంగా వారి యొక్క ఓటు హక్కును వినియోగించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ హారిక భగవాన్ రెడ్డిహాతెలిపారు.

## గాలిపల్లి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**ఇల్లంతకుంట,ఆగస్టు 06 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఎస్.విజయ,డి.విజయ మాట్లాడుతూ తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి అత్యంత మేలుకలిగినవే.తల్లిపాల ద్వారా బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుంది.ముర్రు పాలు తాగడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారు అని తెలిపారు.అలాగే గర్భిణీలు,బాలింతలు తీసుకోవలసిన ఆహారపు జాగ్రత్తలపై కూడా అవగాహన కల్పించినట్లు చెప్పారు.ఈ సందర్భంగా చిన్నారులకు డబ్బా పాలు ఇచ్చే విషయంలో జాగ్రత్తగా ఉండాలనీ,అవి కొన్నిసార్లు అనారోగ్యానికి దారితీయవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎం కవిత,ఆశా కార్యకర్తలు సరిత,భారతి,లక్ష్మి తదితరులుహాపాల్గొన్నారు.

## జై గౌడ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా అమ్రాబాద్ కు చెందిన నోముల సురేష్

**గౌడ్‌లిఆగస్టు 6 మనవార్త ప్రతినిధి** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ కు చెందిన నోముల సురేందర్ గౌడ్ ను జై గౌడ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది. ఇందుకుగాను మండల కేంద్రం అమ్రాబాద్ గౌడ సంఘం సభ్యులు మరియు గ్రామ ప్రజలు, హర్షం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జాతీయ అధ్యక్షులు కౌండిన్యశ్రీ డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు కౌండిన్యశ్రీ గుండ్రాతి నారాయణ గౌడ్ నియామక పత్రం అందజేసి సన్మానించారు, అనంతరం సురేష్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి, నాకు ఈ రాష్ట్ర స్థాయి బాధ్యతను అప్పగించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ,ఈ నియమాకం నా బాధ్యతను పెంచిందని అన్నారు, గీత కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా, గీత కార్మికుల హక్కుల కోసం గౌడ కులస్తులను ఏకం చేస్తానని, వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని అన్నారు, అదేవిధంగా బహుజన విప్లవ వీరుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు, అదేవిధంగా సర్దార్ గౌతు లచ్చన్న గారు మరియు కామ్రేడ్ బొమ్మగాని ధర్మం బిక్షంగౌడ్ అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధన కోసం పని చేస్తారని అన్నారు... అనంతరం అమరాబాద్ కు చెందిన సురకారపు శ్రీనివాస్ గౌడ్ కి జిల్లా అధ్యక్షులు తమటం వెంకటస్వామి గౌడ్ జిల్లా కార్యదర్శిగా నియమాకం చేశారు,అనంతరం మడ్డి హరీష్ గౌడ్ కి జిల్లా యువజన ఉపాధ్యక్షులుగానియమించారు.కావున గ్రామస్తులు వీరి నియామకం పట్ల హర్షంహావ్యక్తంహాచేశారు.

# తండ్రీ, కొడుకుల మధ్య గొడవ..

మొదటి పేజీ తరువాత...

ఉడుమల్‌పేట సమీపంలోని కుడిమంగళంలో అన్నాడీఎంకే ఎమ్మెల్యేకు చెందిన ప్రైవేట్ ఎస్టేట్ ఉన్నది. మూర్తి, అతడి ఇద్దరు కుమారులైన తంగపాండియన్, మణికంఠన్ అక్కడ పని చేస్తున్నారు. కాగా, సోమవారం రాత్రి మద్యం సేవించిన తండ్రీ కొడుకులు ఘర్షణపడ్డారు. వారు తీవ్రంగా కొట్టుకోవడంతో పోలీసులకు సమాచారం అందింది. దీంతో రాత్రివేళ గస్తీ విధుల్లో ఉన్న ఎస్ఎస్ఐ షణ్ముగవేల్ పోలీస్ వాహనంలో అక్కడకు చేరుకున్నారు. తండ్రీ, కుమారుల మధ్య ఘర్షణను నివారించడానికి ఆయన జోక్యం చేసుకున్నారు. గాయపడిన తండ్రి మూర్తిని ఆసుపత్రికి తీసుకెళ్లడానికి అంబులెన్స్ ఏర్పాటు కోసం ప్రయత్నించారు.మరోవైపు మూర్తి పెద్ద కుమారుడు తంగపాండియన్‌తో పోలీస్ అధికారి షణ్ముగవేల్ మాట్లాడుతున్నారు. ఇంతలో వెనుక వైపు నుంచి వచ్చిన చిన్న కుమారుడు మణికంఠన్ కొడవలితో ఆయనపై దాడి చేశాడు. ఆ తర్వాత తండ్రీ, పెద్ద కొడుకు కూడా పోలీస్ అధికారిని వెంటాడారు. ఆ ముగ్గురు కలిసి ఆయనను కొడవలితో నరికి చంపారు. ఇది చూసి పోలీస్ వాహనం డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు. పోలీస్ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాడు. దీంతో పరారీలో ఉన్న ముగ్గురు నిందితులను పట్టుకునేందుకు పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు.కాగా, పోలీస్ అధికారి షణ్ముగవేల్ హత్యపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి సంతాపం తెలిపారు. కోటి ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఆ పోలీస్ అధికారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. అయితే అన్నాడీఎంకే ఎమ్మెల్యే ఎస్టేట్ వద్ద జరిగిన ఈ సంఘటనపై ఆ పార్టీ ఇంకా స్పందించలేదు.

# తమలపాకు తులసి గింజలను కలిపి తింటే అద్భుతమైన ప్రయోజనాలు



మామూలుగా చాలామంది ఈ తమలపాకు తినే అలవాటు ఉంటుంది. ఈ తమలపాకుని పాన్ బీడా, పాన్, ఇంకా కొన్ని కొన్ని పదార్థాల ద్వారా తమలపాకులు తీసుకుంటూ ఉంటారు. తమలపాకును తినడానికి ఇష్టపడేవారు తమలపాకు, జర్దా, సున్నం కలిపి తింటే ఆరోగ్యానికి చాలా హానికరం.అయితే ప్రతి నాణేనికి రెండు వైపులా ఉన్నట్టుగానే తమలపాకు తినడం వల్ల కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. తమలపాకు లోని ఆస్ట్రింజెంట్ ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గిస్తుంది. తమలపాకులు, తులసి గింజలను కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. తమలపాకులు, తులసి గింజలను కలిపి తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది అనేక విధాలుగా ఇన్ఫెక్షన్లతో పోరాడడంలో సహాయపడుతుంది. తమలపాకులు, తులసి గింజలను కలిపి తీసుకోవడం వల్ల శరీరంలోని అనేక రకాల బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది. వాతావరణంలో మార్పు కారణంగా శరీరంలో అనేక రకాల సమస్యలు మొదలవుతాయి. ఈ సమస్యలలో జలుబు, దగ్గు కూడా ఒకటి. జలుబు అనేది ఒక సాధారణ అనారోగ్య సమస్య. కానీ కరోనా వైరస్ తర్వాత ఈ వ్యాధి సాధారణమైనది కాదు. అటువంటి పరిస్థితిలో తమలపాకులు, తులసి గింజలతో కలిపి తింటే చక్కటి ఫలితం ఉంటుంది. ఇది జలుబు, దగ్గు సమస్యను దూరం చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల గొంతు నొప్పి, దృఢత్వం నుండి ఉపశమనం లభిస్తుంది. ఈ తమలపాకుపాటు తులసి గింజలను తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ కూడా బలంగా ఉంటుంది. దీంతో పొట్ట సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. తులసి గింజలను తమలపాకులతో కలిపి తీసుకుంటే మలబద్ధకం, గ్యాస్ సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. తమలపాకులు, తులసి గింజలు కలిపి తీసుకోవటం వల్ల చిగుళ్ల వాపు, దంతాల పసుపు నుండి కూడా ఉపశమనాన్ని అందిస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు చిగుళ్లలో వాపు, గడ్డలు, రక్తస్రావం నుండి ఉపశమనం కలిగిస్తాయి. చాలా సార్లు నోటి నుండి దుర్వాసన సమస్య ఉంటుంది. ఈ దుర్వాసన చాలాసార్లు బ్రష్ చేసినా, కడిగినా పోదు. అయితే తమలపాకులో తులసి గింజలు వేసి క్రమం తప్పకుండా తీసుకుంటే నోటి దుర్వాసన సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.

# తల్లిపాల వారోత్సవాలు



**ములుగు ఆగస్టు 6 మనవార్త** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ములుగు పరిధిలోని మల్లంపల్లి మండలం మల్లంపల్లి సర్కిల్లో తల్లిపాల వారోత్సవాలు జరపడం జరిగింది.ఆ కార్యక్రమానికి ములుగు ప్రాజెక్ట్ సిడిపిఓ కే.శిరీష ముఖ్యఅతిథిగా వచ్చారు.ఆ కార్యక్రమంలో భాగంగా తల్లులు,గర్భిణీలకు కౌన్సిలింగ్ ద్వారా తల్లిపాల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది. పుట్టిన వెంటనే గంటలోపు మురుపాలు పట్టాలని,తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు.పిల్లలకు తల్లి పాలిచ్చే విధానం చూపించడం జరిగింది.ప్రతి పిల్లవాడికి రెండు గంటలకు ఒకసారి పాలు పట్టాలని,ఆరు నెలల వరకు కచ్చితంగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది.తల్లిపాలు కాకుండా బిడ్డకు ఏమీ తాగించరాదు, తినిపించరాదు,తల్లిపాలు మొదటి ఆరు నెలలు బిడ్డకు సంపూర్ణ పోషకాహారము బిడ్డకు సరిపోను ప్రోటీన్లు, విటమిన్స్,క్యాల్షియం,నీరు, మొదలైనవి పోషకాలు రోగనిరోధక శక్తి అందులో లభిస్తుంది.రోజుకు 8 నుండి పది సార్లు తల్లిపాలు బిడ్డకు పట్టాలని,తక్కువ బరువున్న బిడ్డకు ప్రతి రెండు గంటలకు తల్లిపాలు పట్టాలనీ,ఒక్క రొమ్ము పూర్తిగా త్రాగాక రెండో రొమ్ము పట్టాలి ముందు వచ్చే పాలు పల్చగా తక్కువ పోషకాలతో ఉంటాయి తర్వాత పాలు చిక్కగా ఉండి ఎక్కువ పోషకాలతో ఉంటాయి పాలు త్రాగేపుడు గుట్కా వేస్తుంది గమనించాలనీ,బిడ్డ ఆకలి సౌలభ్యాలను అవసరాన్ని గుర్తించి పాలు త్రాగించాలి. తల్లిపాలు చీకలేని బిడ్డ తక్కువ బరువుతో ఉన్నవారికి రొమ్ము పాలు గిన్నెలోకి పిండి చెంచాలో తాగించాలి.తాగిన తరువాత బుజం పైన వేసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంపీఓ హనమంతరావు, ములుగు ప్రాజెక్ట్ సూపర్వైజర్స్ కమరున్నిసా బేగం,సరస్వతి, రమాదేవి,అనంతలక్ష్మి, కావ్య ,కళావతి,అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

# విద్యార్థులతో సైబర్ దివస్



**జహీరాబాద్, ఆగష్టు 6 (మన వార్త):** సైబర్ దివాస్ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జహీరాబాద్ ఆచార్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శికాగోయల్ ఐపిఎస్ ఆదేశానుసారం, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ సూచనల మేరకు జిల్లా వ్యాప్తంగా సైబర్ జాగ్రుకత దివాస్ పేరుతో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగుతుందన్నారు. వ్యాపార పెట్టుబడి మోసాలు, పార్ట్ టైం జాబ్ స్కామ్స్, ఐడెంటిటీ థెఫ్ట్, అక్రమ క్రెడిట్ కార్డ్ వాడకం లోన్ మోసాలు, నకిలీ లోన్ యాప్స్ లాంటి ఆర్థిక ఉచ్చులో పడవొద్దన్నారు. ఆన్‌లైన్ భద్రత చిట్కాలు, డిజిటల్ ప్రపంచంలో మీరే మీ రక్షకులని డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య అని, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం అన్నారు. అత్యాశకు పోయి సైబర్ నేరాలకు బాలవుతున్నది విధ్యావంతులే అధికమన్నారు. ఏ పోలీసు అధికారి ఎంక్వైరీ పేరుతో నేరుగా వాట్స్ ఆప్ వీడియో కాల్స్ చేయరని, డిజిటల్ అరెస్ట్ అని కాల్స్ వస్తే నమ్మరాదన్నారు. అనుమానిత ఫోన్ నెంబర్ల నుండి కాల్స్ వస్తే సంబంధిత పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలని, సైబర్ క్రైమ్ పోర్టల్ నందు రిపోర్ట్ చేయాలని సూచించారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్ మోసాలు చేయడానికి అవకాశం ఉందని, సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాల నుండి బయటపడవచ్చని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటల లోపు 1930 కు కాల్ చేసి గాని, యన్సిఆర్పి (**https://www.cybercrime.gov.in**) పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ ఎస్ఐ వినయ్ కుమార్, చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే కుంగ్ ఫు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు

**వేములవాడ ఆగస్ట్ 06 ( మన వార్త ప్రతినిధి )**వేములవాడ సమూరై గోజు ర్యూ కరాటే డో అకాడమీ సెకండ్ స్టేట్ లెవెల్ ఓపెన్ టూ అల్ స్టైల్ కరాటే కుంగ్ ఫు ఆధ్వర్యం లో జరిగిన పోటీ లో పాల్గొని విజేత గా నిలిచి ప్రథమ స్థానంలో గోల్డ్ మెడల్ సాధించినజడ్ పి హెచ్ సి గర్ల్స్, వేములవాడ లో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థిని కుమారి.ఆర్ మేఘన నుపాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.బన్నాజి, ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి సన్మానం చేసారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.బన్నాజీ మాట్లాడుతూ విద్యార్థులు చదువు తో పాటు అన్ని రంగాల్లో రాణించాలి అని, విద్యార్థిని మేఘన గెలుపుకు కృషి చేసిన కరాటే మాస్టర్ జి. దివ్య కిశుభాకాంక్ష లు, అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కృష్ణ, యాదగిరి, బాలరాజు, హరికృష్ణ, సత్యనారాయణ, మాధవి, సరిత, అరుంధతి, స్వాతి బాబురాజ్, రవీందర్ రావు మొదలైన వారు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ మండలం ముప్పారం పరిధిలోని కేజీబీవీని సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ జిల్లా ఆగస్టు 06(మనవార్త ప్రతినిధి):** విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు.బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం కేజీబీవీ ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.కేజీబీవీ లోని తరగతి గదులు, స్టోర్ రూమ్,డార్మెట్రీ, వంటగదిని తనిఖీ చేశారు.తరగతి గదులను సందర్శించి విద్యార్థినులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు.స్టోర్ రూమ్ లోని కూరగాయలు,నిత్యావసర వస్తువులను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం,పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలని అన్నారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ సదానందం,పాఠశాల ప్రత్యేక అధికారి మాధవి, ఉపాధ్యాయులు,తదితరులు ఉన్నారు.

# ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం ధర్నా



**-దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి...**

**దేవరకద్ర,ఆగస్టు06(మన వార్త ప్రతినిధి)**


తెలంగాణ రాష్ట్రలో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బీసీ బిల్లు ను కేంద్రం ప్రభుత్వం ఆమోదించాలని,కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అందుకు ఢిల్లీ లో తెలంగాణ ప్రజా ప్రతినిధులతో కలిసి ధర్నా చేస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ ప్రక్రియ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ మరియు అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆమోదించడం జరిగిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగనన చేపట్టి బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని భావిస్తున్న తరుణంలో బిల్లు కేంద్ర ప్రభుత్వం పెండింగ్ లో పెట్టడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీ సోదరి సోదరీమణులందరూ ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్ అమలు చేయాలని చూసి క్యాబినెట్ ఆమోదించే గవర్నర్ దగ్గరికి పంపడం,గవర్నర్ ఆమోదం ఇంకా లభించకపోవడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజ్ మరియు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు,కార్పొరేషన్ చైర్మన్లు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ సభ్యులు,బీసీ సంఘాల సభ్యులు అందరూ కూడా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని ధర్నా నిర్వహించామని కోరారు.ఆ తర్వాత ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి రాష్ట్రపతి ని కలిసి బీసీ బిల్లు ఆమోదించడానికి సహకరించాలని అన్నారు.

# ఘనంగా యెల్ల పోశెట్టి జన్మదిన వేడుకలు




**వేములవాడ ఆగస్టు 06 ( మన వార్త ప్రతినిధి )** బుధవారం రోజున వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ జిల్లా సంస్కృతిక కళా సంస్థల సమాఖ్యవెన్నమల్ల కళా బృందం శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి 60వ జన్మదిన వేడుకల కార్యక్రమము ఘనంగా నిర్వహించనైనది ముందుగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనము చేసుకొని రాజన్న కోడె ముక్కును చెల్లించుకున్నారు. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లోని డిపిఆర్ఓ కార్యాలయం నందు జిల్లా పౌర సంబంధాల అధికారి వంగల శ్రీధర్ యెల్ల పోశెట్టిని సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కళాకారుల ప్రధాన కార్యాలయం నందు కళాతపస్వి యెల్ల పోశెట్టిని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం కార్యాలయం నందు ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నందు అన్నదాన కార్యక్రమము మరియు సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ సేవా సమితి నందు అన్నదాన కార్యక్రమము కళాకారులందరికి భోజన సౌకర్యము ఏర్పాటు చేయడమైనది కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం నందు కకళాకారులుకళా కారునిలు వ్యాపారులు కుటుంబ సభ్యులు ఆత్మీయ సభ్యుల మధ్య కేక్ కట్ చేసి 60వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనైనది కళాకారుల ఆటపాటల కార్యక్రమంలో పాల్గొన్న. నేరెళ్ల తిరుమల గౌడ్ బొడ్డు రాములు భారతీయ జనతా పార్టీ చందుర్తి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లేశం, బీజేపీ సీనియర్ నాయకులు చిలుముల హనుమయ చారి, బోరుగాయ తిరుపతి, తెల్లం మురళి మధు డాక్టర్ జి నర్సం వనం రాజయ్య బొజ్జ బొడ్డు నారాయణ, ఎల్లయ్య, పులకం లచ్చయ్య, బుర్రి శంకరయ్య, పిన్నింటి హనుమన్లు, కుశ హరీష్, సత్రం సరిత, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓలే ఓలే గుంటా.. నీ ఒళ్లోకొచ్చి పంటా...




అగ్ర హీరో రవితేజ 75వ సినిమా 'మాస్ జాతర' ఈ నెల 27న విడుదల కానున్న విషయం తెలిసిందే. రచయిత భాను భోగవరపుని దర్శకుడిగా పరిచయం చేస్తూ సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఆడియన్స్‌లో అంచనాలు భారీగానే ఉన్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ఈ సినిమా ప్రమోషన్‌ని మేకర్స్ వేగవంతం చేశారు. ఇందులో భాగంగా ఈ సినిమా నుంచి రెండో పాటను మంగళవారం విడుదల చేశారు. 'ఓలే ఓలే గుంటా.. నీ అయ్య కాడ ఉంటా.. నీయమ్మ కాడ తింటా.. నీ ఒళ్లోకొచ్చి పంటా..' అంటూ సాగే ఈ ఊరమాస్ గీతాన్ని భాస్కర్ యాదవ్ రాయగా, భీమ్స్ సిసిరోలియో స్వరపరిచారు. రోహిణి సోరట్ ఆలపించారు. థియేటర్లలో ప్రేక్షకులతో సెప్పులు వేయించేలా మంచి మాస్ బీట్‌తో ఈ పాట సాగింది. రవితేజ, శ్రీలీల జోడి ఈ పాటతో మాస్‌ని మరోసారి ఆకట్టుకుంటుందని, ఇద్దరూ పోటాపోటీగా నర్తించి పాటను మరోస్థాయిలో నిలబెట్టారని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి మాటలు: నందు సవిరిగాన, కెమెరా: విధు అయ్యన్న, సమర్పణ: శ్రీకర స్టూడియోస్, నిర్మాణం: సితార ఎంటైర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్.

# టాలీవుడ్ డైరెక్టర్‌తో సినిమాకు

## జాక్వెలిన్ ఫెర్నాండేజ్ గ్రీన్ సిగ్నల్.. !



కిక్, రేస్, రైడ్, వెల్‌కమ్, హౌస్‌ఫుల్, ఫతేహ్ సినిమాలతోపాటు చాలా ప్రాజెక్టుల్లో మెరిసింది శ్రీలంకన్ బ్యూటీ జాక్వెలిన్ ఫెర్నాండేజ్. ఈ భామ ఫీ మేల్ సెంట్రిక్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఓ వైపు అందాలను ఆరబోస్తూనే.. మరోవైపు నటనకు ఆస్కారమున్న పాత్రలను చేస్తూ సిల్వర్ స్క్రీన్‌పై తనదైన ముద్ర వేసుకున్న బాలీవుడ్ భామల్లో ఒకరు జాక్వెలిన్ ఫెర్నాండేజ్. ఈ శ్రీలంకన్ బ్యూటీ కిక్, రేస్, రైడ్, వెల్‌కమ్, హౌస్‌ఫుల్, ఫతేహ్ సినిమాలతోపాటు చాలా ప్రాజెక్టుల్లో మెరిసింది. ఈ భామ ఫీ మేల్ సెంట్రిక్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. జాక్వెలిన్ ఫెర్నాండేజ్ టాలీవుడ్ డైరెక్టర్‌తో సినిమా చేసేందుకు రెడీ అయిందన్న వార్త ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. పేపర్ బాయ్, అరి సినిమాలతో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు వీ జయ శంకర్. ఈ డైరెక్టర్ ఓ స్క్రిప్ట్‌ను జాక్వెలిన్ ఫెర్నాండేజ్‌కు వివరించగా.. కథనం, తన పాత్ర నచ్చడంతో జాక్వెలిన్ ఫెర్నాండేజ్ వెంటనే సినిమాకు ఓకే చెప్పిందని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ వీఎఫ్ఎక్స్ ఎలిమెంట్స్‌తో డిజైన్ చేసిన స్క్రిప్ట్ ప్రేక్షకులను సరికొత్త అనుభూతిని అందించడం పక్కానట. అంతేకాదు మేకర్స్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారట. తాజా టాక్ ప్రకారం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో భారీ స్థాయిలో రాబోతున్నట్టు సమాచారం. డైరెక్టర్ జయశంకర్ స్క్రిప్ట్‌కు ఫైనల్ టచ్ ఇచ్చే పనిలో బిజీగా ఉన్నాడని.. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే త్వరలోనే సెట్స్‌పైకి తీసుకెళ్లడం ఖాయమని ఇన్‌సైడ్ టాక్. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఇదివరకెన్నడూ చూడని నయా అవతార్‌లో కనిపించబోతుందట.

# నన్నంతా అలా గుర్తుపెట్టుకోవాలి



అగ్ర నటుడు ఎన్టీఆర్ క్రేజీ రికార్డును సొంతం చేసుకున్నారు. ఆయన ముఖచిత్రంతో కూడిన ప్రముఖ మాగజైన్ 'ఎస్క్వైర్ ఇండియా' తాజా ఎడిషన్ మార్కెట్లోకి విడుదలైంది. ఎన్టీఆర్ ఫొటోతో కూడిన ఈ మాగజైన్ కవర్‌పేజీ ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నది. ఈ మాగజైన్‌కి సంబంధించిన ఫొటో షూట్ దుబాయ్‌లో జరిగిందని సమాచారం. ఈ క్రమంలో 'ఎస్క్వైర్ ఇండియా'కు తారక్ కొన్ని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. 'నా జీవితం విషయంలో ఏదీ నేను ప్లాన్ చేసుకోలేదు. 'కుంగ్ ఫూ పాండా'లో ఒక కొటేషన్ నాకెంతో ఇష్టం. 'నిన్నటి రోజు చరిత్ర.. రేపటి రోజు తెలియని మర్మం.. కానీ ఈ రోజు మన చేతిలో ఉన్న గొప్ప బహుమతి'. నా మనసులో నాటుకు పోయిన కొటేషన్ ఇది. అందుకే నా దృష్టి ఎప్పుడూ వర్తమానంపైనే ఉంటుంది. ఒక నటుడిగా నేను ఏది చేయడానికైనా సిద్ధమే. ఇక నా సినీ వారసత్వం గురించి ఇప్పటికిప్పుడు నాకు తెలీదు. అది వారి వ్యక్తిగతం. ఆ విషయంలో నేను ప్లాన్ చేసేదేంలేదు. ప్రేక్షకుల మదిలో నిలిచిపోయే కథలు చెప్పడమే నా లక్ష్యం. భావోద్వేగాలతో కూడిన నిజాయితీ పరుడిగా నన్ను అందరూ గుర్తుపెట్టుకోవాలి. నా కోరిక అదొక్కటే.' అన్నారు ఎన్టీఆర్. బాలీవుడ్‌లో ఆయన నటించిన తొలి సినిమా 'వార్ 2' ఈ నెల 14న విడుదల కానున్న విషయం తెలిసిందే.

# సు ఫ్రమ్ సో నవ్వుల హంగామా




కర్ణాటకలో విమర్శకుల ప్రశంసలందుకోవడంతోపాటు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించిన చిత్రం 'సు ఫ్రమ్ సో'. ఈ సినిమాను అదే పేరుతో ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ తెలుగులో విడుదల చేస్తున్నది. ఈ నెల 8న విడుదల కానున్న ఈ సినిమాలో షనీల్ గౌతమ్, జె.పి.తుమినాడ్, సంధ్య అరకెరె, ప్రకాష్ కె.తుమినాడ్, దీపక్ పనాజే, మైమ్ రాందాస్ ముఖ్య పాత్రధారులు. జె.పి.తుమినాడ్ దర్శకుడు. శశిధర్‌శెట్టి బరోడా, రవిరాయ్ కలసా, రాజ్ బి.శెట్టి నిర్మాతలు. ప్రమోషన్‌లో భాగంగా మంగళవారం ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఆద్యంతం వినోదాత్మకంగా ట్రైలర్ సాగింది. 'గ్రామీణ జానపద కథలు, మూఢ నమ్మకాలు మిళితమైన వినోదాత్మక ప్రయాణమే 'సు ఫ్రమ్ సో'. ఓ పల్లెటూరిలో జరుగుతున్న విచిత్ర సంఘటనల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఓ వ్యక్తి ఆలోచన ఆ ఊరును గందరగోళంలోకి నెడుతుంది. ఆ తర్వాత నవ్వుల హంగామా మొదలవుతుంది.' అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: ఎస్.చంద్రశేఖరన్, సంగీతం: సుమేద్.కె, నేపథ్య సంగీతం: సందీప్ తులసీదాస్.

# బాక్సర్ల జోరు




ఆసియా అండర్-19, 22 బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత యువ బాక్సర్ల జోరు కొనసాగుతున్నది. ఇప్పటికే ఈ టోర్నీలో అండర్-22 విభాగంలో సుమారు డజనుకుపైగా పతకాలు ఖాయమవగా మంగళవారం జరిగిన అండర్-19 విభాగంలో ఏకంగా ఏడుగురు అమ్మాయిలు సెమీస్ చేరుకుని పతకాలు ఖాయం చేసుకున్నారు. మంగళవారం జరిగిన క్వార్టర్స్ పోరులో యక్షిత (51 కిలోలు), నిషా (54 కి.), ముస్కాన్ (57 కి.), విని (60 కి.), ఆకాంక్ష (70 కి.), ఆర్తి కుమారి (75 కి.) తమ ప్రత్యర్థులను చిత్తుచేసి సెమీస్ చేరారు.

# స్వదేశానికి గిల్ సేన




ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-2తో డ్రా చేసుకున్న యువ భారత జట్టు స్వదేశానికి తిరుగు ప్రయాణమైంది. ఓవల్ టెస్టు ముగిసిన తర్వాత మంగళవారం ఉదయమే భారత జట్టులోని పలువురు సభ్యులు లండన్‌ను వీడారు. లండన్ నుంచి దుబాయ్‌కు చేరుకునే ఆటగాళ్లు.. అక్కడ్నుంచి నేరుగా ఎవరి స్వస్థలానికి వారు వెళ్లనున్నారు. సిరాజ్, అర్ష్‌దీప్, శార్దూల్ ఇప్పటికే లండన్‌ను వీడగా పలువురు క్రికెటర్లు ఇంకా అక్కడే ఉన్నారు. సిరాజ్ దుబాయ్ నుంచి నేరుగా హైదరాబాద్‌కు రానున్నాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## సైబర్ జాగరుక్తా దివాస్ సందర్భంగా సైబర్ క్రైమ్ అవగాహనా నాటక ప్రదర్శన



**-రాజన్న సిరిసిల్ల జిల్లా సైబర్ సెల్ (డి 4సీ) వారి ఆధ్వర్యంలో నిర్వహణ..**

**-సైబర్ జాగరుక్తా దివాస్ కార్యక్రమం లో పాల్గొన్న వేములవాడ రూరల్ ఎస్ ఐ. అంజయ్య..**


**వేములవాడ ఆగష్టు 06 (మన వార్త ప్రతినిధి)** వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల లో జిల్లా సైబర్ సెల్ (డి 4సీ) వారి ఆధ్వర్యంలో విద్యార్థుల చే సైబర్ నేరాల పై నాటక ప్రదర్శన తో అవగాహన కల్పించారు అని వేములవాడ రూరల్ ఎస్ ఐ అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ అంజయ్య మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాలలో సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సైబర్ నేరాల మీద అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపారు. జిల్లా సైబర్ సెల్ కానిస్టేబుల్ శ్రీకాంత్ మాట్లాడుతూ సైబర్ నేరాల పై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి అని, ప్రజల కు అవగాహన కల్పించటం కోసం ఈ నాటక ప్రదర్శన నిర్వహించడం జరిగింది అని తెలిపారు. వేములవాడ రూరల్ మండల విద్యాధికారి కిషన్ మాట్లాడుతూ సైబర్ నేరాల పై ప్రతీ నెల విద్యార్థుల కు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని, విద్యార్థుల కు సైబర్ నేరాల పై అవగాహన ఉంటే వారి కుటుంబం మొత్తానికి అవగాహన వున్నట్టే, భవిష్యత్తు లో సైబర్ నేరాల కట్టడి లో విద్యార్థుల ది కీలక పాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా సైబర్ సెల్ నుండి శ్రీకాంత్ వేములవాడ రూరల్ సైబర్ వారియర్ రాజశేఖర్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు




**జమ్మికుంట, ఆగస్టు 06( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ విదేశాల్లో తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా, ఢిల్లీ నుంచి అమెరికా దాకా వ్యాప్తిచేయడంలో ఆయన పాత్ర మరవలేనిదన్నారు. ఆచార్య జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని ఆయన అన్నారు. 1952 నాన్ ముల్కీ ఉద్యమంలోకి ఆనాటి నుంచి సమరశీల పాత్రను పోషించారన్నారు. విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మొదటి ఎస్సార్సీ కమిషన్ ముందు హాజరై తెలంగాణ వాణిని బలంగా వినిపించిన మేధావి కొత్తపల్లి జయశంకర్ అని, అధ్యాపకునిగా, పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి ఆచరించే మహనీయుడు జయంశకర్ అన్నారు. తెలంగాణ డిమాండ్‌ను 1969 నుంచి సునిశితంగా అధ్యయనం చేస్తూ, విశ్లేషిస్తూ ప్రతీరోజూ రచనలు చేసారన్నారు. తెలంగాణలోని ప్రతీపల్లె ఆయన మాటతో పోరాట గుత్ప అందుకున్నదని, ఆయన తిరగని ప్రాంతం లేదు. తెలంగాణ విషయంలో ఆయన చెప్పని సత్యం లేదు. జాతీయ, అంతర్జాతీయ వేదికలమీద, విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభలో, సమావేశాల్లో తెలంగాణ రణన్నినాదాన్ని వినింపించిన పోరాట శీలి ప్రొఫెసర్ జయశంకర్ అని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఆయన చూపిన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ లు భాస్కర్, వాణి, శ్రీనివాస్, ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్ లతో పాటు వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా ఉత్సవ విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు



**- ఈ నెల 8న ప్రాయశ్చిత్త హోమం...**

**హుజూరాబాద్,ఆగష్టు06( మన వార్త ప్రతినిధి):** హుజూరాబాద్ పట్టణంలోని కేసీ క్యాంపులోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నూతన ఉత్సవ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకులు నిఖిలాచార్యులు, నందకిశోరాచార్యులు, శ్రీహర్షచార్యులు, సుదర్శనా చార్యులు, రామాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విగ్రహాలను గూడూరు ప్రభాకర్ రెడ్డి సుమావాణి, ఊరడి సుధాకర్ రెడ్డి-సుగుణ, పీవీ నరేష్, సారయ్య- సుజాత, చందా నగేష్-జ్యోతి, రాజు, సురేందర్, గణపతిరెడ్డి బహూకరించారు. 6న నిత్య హోమం, ఆదివాస హోమం, జల, క్షీరాధివాసం, నిత్య పూర్ణాహుతి, 7న మూర్తులకు పంచామృతాభిషేకం, వాస్తు హోమం, నిత్య పూర్ణాహుతి, ఫల, పుష్ప, శయ్యాధివాసం, ధాన్యాధివాస, 8న ప్రాయశ్చిత్త హోమం, మహా పూర్ణాహుతి, ఉదయం 11.15గంటలకు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రాణ ప్రతిష్ఠా, నేత్రోన్మలనం, కుంభప్రోక్షణ, ద్రిష్టి కుంభ, శాంతి కళ్యాణం, ఋత్విక్ గరణం, మహదాశీర్వచనం, తీర్థప్రసాద గోష్ఠి కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాసి సురేందర్ దంపతులు తోపాటు భక్తులు పాల్గొన్నారు.

## హలో బీసీ ఛలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్



**- బీసీలకు 42 శాతానికి కట్టుబడి ఉన్నాం..**

**- బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్..**

**జమ్మికుంట, ఆగస్టు 06( మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని,దానికి మద్దతుగా అసెంబ్లీ లో,క్యాబినెట్ లో తీర్మానం చేసి పార్లమెంట్ ఆమోదానికి పంపామని కేంద్రంలోని బీజేపీ లోకసభలో బీసీ రిజర్వేషన్ చేయించాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ తో పాటు రాష్ట్ర టీపీసీసి ఉపాధ్యక్షులతో పాటు పాల్గొన్నారు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలుకు కట్టుబడి బిల్లుకు ఆమోదం తెలిపి రాష్ట్రపతి,గవర్నర్ దగ్గరికి పంపామని వెంటనే ఆమోదం తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో 24 గంటల వైద్య సేవలు అవసరం



**ఇల్లంతకుంట, ఆగస్టు 6 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి. హెచ్.సి) లో రోజూ ఉదయం నుండి సాయంత్రం వరకు మాత్రమే వైద్యులు అందుబాటులో ఉండడాన్ని మండల ప్రజలు గంభీరంగా పరిగణిస్తున్నారు. రాత్రి వేళల్లో అత్యవసర వైద్య సేవలు అందకపోవడం వల్ల అనేక మంది ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. హుటాహుటిన చికిత్స అవసరమైన సందర్భాల్లో సమీపంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలో 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా ఇది మండల కేంద్రం కావడంతో ఇక్కడ వైద్య సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండాలని భావిస్తున్నారు. అలాగే ప్రతి బుధవారం చిన్నపిల్లలకు ఇచ్చే వాక్సిన్లు పెద్దలింగాపూర్ పి. హెచ్.సి లో నిల్వ ఉంచడం వల్ల,అవి ఉదయం సమయాల్లో ఇల్లంతకుంటకు రవాణా చేయడం ఆశా వర్కర్లకు పెద్ద సవాలుగా మారింది. సమయానికి సేవలు అందించేందుకు ఈ వాక్సిన్లు నేరుగా ఇల్లంతకుంట పి. హెచ్.సి లోనే నిల్వ ఉంచాలని వారు కోరుతున్నారు. ఈ సమస్యలపై మండలాధికారులు త్వరగా దృష్టి సారించి మండల కేంద్రంలో 24 గంటల వైద్య సేవలు అందించేటట్లు చేయాలని ఎన్ హెచ్ ఆర్ సి మండల సభ్యులం కోరుచున్నాము. ఈ సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు ఎన్‌హెచ్‌ఆర్‌సి మండల చైర్మన్ కాసుపాక శ్రీనివాస్,మండల జనరల్ సెక్రటరీ పినికాసి మనోహర్,జాయింట్ సెక్రటరీలు నారెడ్డి రాజశేఖర్,కాసుపాక బాబు,సోషల్ మీడియా ఇంచార్జ్ తిప్పారపు బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఆగస్టు 6, మనవార్త.** ఉప్పల్ నియోజకవర్గంలోని చిల్కానగర్ లో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన చిల్కానగర్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజం వేసిన గొప్ప నాయకుడు జయశంకర్ అని ఆయన జీవితమంతా తెలంగాణ ప్రజల హక్కుల కోసం అంకితం చేశారని ఆఖరి శ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన నాయకుడు ఆయన ఆలోచనలు, శాస్త్రీయ విశ్లేషణలు, ఉద్యమ పటిమ, ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆయన పాత్ర అపూర్వమైనది. ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను దేశం మొత్తం ముందుంచిన వ్యక్తి జయశంకర్ అని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, తెలంగాణకు సమగ్ర అభివృద్ధి తీసుకురావడమే ఆయనకు మనము అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు పోతుకునూరి సీతారాములు చారి,ప్రధాన కార్యదర్శి అలుగోజు ప్రసాద్ చారి, కోశాధికారి వెంకట్రామ నరసయ్య, సలహాదారులు కొండోజు అశోక్ చారి, పోలోజు నరసింహ చారి, మారోజు లక్ష్మీనారాయణ, యాసోజు నరసింహ చారి, వడ్లూరి రాజయ్య చారి, చేపూరి బ్రహ్మాచారి, చేపూరి వీరాచారి, తకటపల్లి నరసింహ చారి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకాక నిరుపేద కుటుంబం ఇబ్బందులు



**జమ్మికుంట, ఆగస్టు 06( మన వార్త ప్రతినిధి):**
ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాక ఇబ్బంది పడుతున్న ఓ నిరుపేద కుటుంబం జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లె గ్రామపంచాయతీ పరిధిలో గల రంగమ్మపల్లి లో సాదువా పద్మ - సాదువ స్వామి ల దంపతులకు ఒక కుమారుడు వీరు గత కొన్ని సంవత్సరాలుగా కూలినాలి చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. నిరుపేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ పథకం తో తమ చిరకాల కోరిక సొంతింటి కళ నెరవేరుతుంది అని సంతోష పడ్డారు. కాని ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకపోవడంతో కళ కళ్లలోనే కరిగిపోయింది. ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ వీరికి ఇల్లు కేటాయించబడలేదు. ఈ సందర్భంగా సాదువా పద్మ దంపతులు మీడియాతో తమ గోడును వెళ్లబోసుకున్నారు. ప్రభుత్వాలు మారిన పూరిగుడిసెలో ఉంటున్న మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేడని, నిరుపేదలైన మాకు సొంతింటి కళ కలగానే మిగిలిపోతుందని, రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు తమవని, పూరి గుడిసెలో ప్లాస్టిక్ కవర్ కప్పుకొని ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ,చలికి వణుకుతూ జీవిస్తున్నామని, చీకటి పడితే విష సర్పాలతో చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనిహొకోరారు.

## నూకపెల్లి సరస్వతిమాత ఆలయంలో ఘనంగా మూల నక్షత్ర పూజలు


**-పసుపు అలంకారంలో అమ్మవారి దర్శనం...**

**జగిత్యాల, ఆగస్టు 6 (మనవార్త ప్రతినిధి):**
జగిత్యాల జిల్లాలోని నూకపెల్లి అర్భన్ కాలనీలో కోలువై ఉన్న సరస్వతి దేవి ఆలయంలో శ్రావణమాస పూజలు భక్తులచే ఘనంగా నిర్వహించారు అమ్మవారి ఆలయ అర్చకులు కేతారాజు లక్ష్మీ నరసింహ రాజు వారి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు పూజల్లో భాగంగా ఉదయం 6 గం లకు సుప్రభాతం సేవ నిర్వహించి తదుపరి అమ్మవారిని 20కిలోల పసుపుతో అలంకారం చేసి భక్తులకు దర్శనమిచ్చారు 9గంలకు భక్తులచే సరస్వతి హోమం నిర్వహించారు తదుపరిచిన్నపిల్లలకుఅక్షరాబ్యాసం ,అన్న ప్రాసన కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు మద్యాహన్నం 12 గం లకు అన్నప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో సుమారు 300మంది భక్తులకు పైగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ బండారి కమలాకర్ రావు బండారి వేణుగోపాల్ రావు, ఏలిమిల్ల సత్తయ్య,గంప రాములు, బోనగిరి సురేష్, ఏల్లాల రాంగోపాల్ రెడ్డి, బండారి దివాకర్ రావు, ఓగులపు గంగమల్లు,చకినంప్రసాద్,బాపురెడ్డి,నిమిషకవి దశరథ మరియు ఆలయ కమిటీ తదితరులు భక్తులుపాల్గొన్నారు.

## గ్రామాల హద్దులను నక్షగా రూపొందిస్తున్న విద్యార్థులు..

**జమ్మికుంట, ఆగస్టు 6, (మన వార్త ప్రతినిధి) :**
గ్రామాలలో ఉండే హద్దులను విద్యార్థులు నక్షగా రూపొందించి, వారు ఏవిధంగా అభివృద్ధి చెందుతున్నారో బుధవారం ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగుడెం గ్రామంలో మల్లారెడ్డి యునివర్సిటీకి చెందిన వ్యవసాయ విద్యార్థులు వారి చదువులో భాగంగా రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్ పీరియన్స్ కార్యక్రమంలో భాగంగా పార్టిసిపేటరీ రూరల్ అప్రైసల్ (పి. ఆర్. ఎ.) గ్రామీణ నక్ష వేయడం జరిగిందన్నారు. ముఖ్య ఉద్దేశం గ్రామంలో ఉన్నటువంటి వనరులను గుర్తించడం, వాటిని ఉపయోగించి వారు ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నారో చుపించడం, వారికి సంభందించిన ప్రధాన సమస్యలు గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలు చూపించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు ఏం.అంజలి, టి.శ్రీతిక, డి.హేమ, బి.సుప్రియ, సుహాన, ఇ.సావ్య మరియు కెవికె శాస్త్రవేత్త డాక్టర్ మహేష్ (కో-ఆర్డినేటర్) పలువురు పాల్గొన్నారు.

## జగిత్యాలలో రోడ్లు జలమయం..



**జగిత్యాల ఆగస్టు 6 (మన వార్త ప్రతినిధి సాకేత ):**
జగిత్యాలలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. రాకపోకలకు ఇబ్బందులు అవడం వల్ల వాహనదారులు చాలా అవస్థలు పడ్డారు. అధిక వర్షానికి రోడ్లపైన వాహనాలు నిలిచిపోయి రవాణాకు అసౌకర్యం కలిగింది. తెలంగాణలో పలు ప్రాంతాల్లో వర్ష సూచనలు ఉన్నప్పటికీ వేరే ప్రాంతాల నుంచి వచ్చినటువంటి ప్రజలు అధిక వర్షానికి రోడ్ల పైన వాహనాలు నిలిచిపోయి ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వచ్చింది.